నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | సెప్టెంబర్ 30.2024 | www.navatelangana.com

పెన్షన్‌దారులకు చిల్లరతో సహా చెల్లించాలి

నవతెలంగాణ-వేములపల్లి

పెన్షన్ దారులకు చిల్లరతో సహా పెన్షన్ చెల్లించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.గ్రామాల్లో వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, గీత కార్మికులకు అందజేసే పెన్షన్లు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ప్రభుత్వం వృద్ధులకు 2016 లు ,వికలాంగుల కు4016 రూపాయలు పెన్షన్ మంజూరు చేస్తున్నారన్నారు. కానీ లబ్దిదారులకి చిల్లర లేవని సాకుతో 2000 ,4000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు.దీనితో లబ్దిదారునికి అందాల్సిన చిల్లర అన్ని గ్రామాల్లో కలిపితే రూ.లక్షల్లో ఉంటుందన్నారు.లబ్దిదారులకు అందాల్సిన ప్రభుత్వ ధనం వృథా అవుతుందన్నారు. పోస్టల్ సిబ్బందిని చిల్లర అడిగితే పెన్షన్ దారుపై చిల్లర ఇవ్వకుండా వారిపై ఆగ్రహంతో అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. నడవలేని స్థితిలో ఉన్నవారికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేసినందుకు 50 రూపాయలు అదనంగా కోత విధిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఈ మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, మోసాల రాంబాబు, వెంకన్న, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముస్కు కృష్ణారెడ్డి, ఎం లక్ష్మారెడ్డి ఎం .జనార్ధన్ రెడ్డి, కమలమ్మ నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు బొల్లికొండ లింగయ్య, సోమేశ్, కిరణ్, వెంకటేశం, వెంకన్న, అంజయ్య, గోవింద్, చంద్రయ్య ,మల్లయ్య, యశోద, జరీనా బేగం, శ్రీలక్ష్మి, సరళ, మాధవి, సుధాకర్, సైదులు, శ్రీనివాస్, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

మార్క్సిజమే ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మార్క్సిజమే ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.దామరచర్ల మండలంలో గాంధీనగర్ సీపీఐ(ఎం) శాఖ ఏడవ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈరోజు ప్రపంచం అంతా కూడా కమ్యూనిస్టు పార్టీ వైపు ప్రజలు కదులుతుందన్నారు.యావత్ ప్రపంచంలో కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభం ఏర్పడి ప్రజలు తిరగుబడుతుంటే ఆ దేశ అధ్యక్షులు పారిపోయే పరిస్థితి నెలకొన్నదన్నారు.ఈ సంక్షోభ సమయంలో మార్క్సిజం ఎర్రజెండా సిద్ధాంతాలే తప్ప ప్రజలను ఎవరు కాపాడ లేదని తెలుసుకుని ప్రజలు చైతన్యవంతులై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని చెప్పారు.అమెరికాలోని చిలీ, బులీలియా మెక్సికో నికరగావా వెనుజుల దేశాల్లో కూడా వామపక్ష ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయన్నారు.అదేవిధంగా కొన్ని రోజుల కింద శ్రీలంక దేశంలో కూడా మార్క్ లిస్ట్ నేత అనురకుమారా దిస్సనాయకే ఆధ్వర్యంలో ఆ దేశ అధ్యక్షునిగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటైందన్నారు.మన దేశంలో ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రూ.150 లక్షల కోట్ల అప్పుచేసి ప్రజలపై పన్నుల రూపంలో పెనుభారం వేసి దేశం ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం ఈ విధంగానే పాలన కొనసాగిస్తే రానున్న కాలంలో భారత దేశ ప్రజలందరి ఈ దేశానికి మహోత్తర మైన సిద్ధాంతం గల మార్క్సిజం మాత్రమే భారత మానవాళికి మార్గదర్శకమవుతుందన్నారు.ఈ శాఖ మహాసభలో గాంధీనగర్ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా బి.ప్రసాద్, సహాయకార్యదర్శిగా ఈదయ్యను శాఖ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోత్ వినోద్‌నాయక్, సీనియర్ నాయకులు పాపానాయక్, కోటిరెడ్డి, దయానంద్, వెంకటయ్య ఉన్నారు.

దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి



నేడు దేశంలో నిరుద్యోగం పోయి పేద మధ్యతరగతి కుటుంబాలు సుఖశాంతులతో జీవించాలంటే దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో సీపీఐ(ఎం) 15వ శాఖ మహా సభకు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో ఈ దేశ సంపదైన ఘనులు రైల్వేలు అడవులు, సమరునిక్షేపాలు, విమానయానం, బ్యాంకింగ్ రంగం మొదలగు వాటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారని చెప్పారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి జీఎస్టీ పన్నుల భారంతో దేశంలోని లక్షలాది పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. కనీస అవసరాలు అయినటువంటి కూడు, గుడ్డ ఉండటానికి ఇల్లు లేక ఇప్పటికి దేశంలోని ప్రజలు కోట్లాదిమంది బాధపడు తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతా ఉందని, అందుకే ఈ దేశాంలో నిరుద్యోగం పోయి పేద మధ్యతరగతి ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలంటే ఈ దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్ అని అన్నారు. అందుకే ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి కార్యకర్తలంతా నడుము కట్టి పనిచేయాలని ఈ మహాసభలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సీపీఐ(ఎం) కేతపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు, మారయ్య సీనియర్ నాయకులు లకపాక రాజు, గుండగాని భాగ్యమ్మ, సుంకరి సత్తయ్య, నీలం సైదులు, చెరుకు సత్తయ్య, సోమయ్య పాల్గొన్నారు.

వసతులు లేవు.. "సర్వే" చేయలేం

- డిజిటల్ సర్వేకు అడ్డంకులు
- చేతులెత్తేస్తున్న ఏఈఓలు
- ఇంకా ప్రారంభం కాని క్రాప్ సర్వే

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ సర్వేకు అడ్డంకులు మొదలయ్యాయి. ఇటీవల సర్వే కోసం ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇచ్చి యాప్‌ను సూచించింది. అయితే వసతులు లేవు.. సర్వే చేయలేమని వారు చేతులెత్తేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ అనంతరం సర్వే ప్రారంభం కావాల్సి ఉండగా నేటికీ ఆరంభం కాలేదు.

రైతు ప్రయోజనాలకే..

భవిష్యత్‌లో ఆహారభద్రత, పంటల బీమాతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడం, ఆహార ధాన్యాల ఎగుమతి, పంటల కొనుగోలు, సాగు ప్రణాళిక, మార్కెటింగ్ తదితరాలకు డిజిటల్ పంట సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో భాగంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక రంగాన్ని అభివృద్ధి పరిచే లక్ష్యంతో 'డిజిటల్ అగ్రి మిషన్' పథకాన్ని కేంద్రం తీసుకొచ్చింది. రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, వ్యవసాయ సామర్థ్యాన్ని పెంచడానికి ఆధునిక సాంకేతికతను వినియోగించనుంది. అయితే ఒక ఏఈఓ 5 వేల ఎకరాలు క్షేత్రస్థాయిలో సర్వే చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న తీరుగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో (మహారాష్ట్ర, ఒరిస్సా) సర్వే కోసం ఏజెన్సీలను ఏర్పాటు చేయగా, మరికొన్ని చోట్ల స్థానిక యువతను ఉద్యోగులుగా నియమించుకున్నట్లు ఏఈఓలు చెబుతున్నారు. మరికొన్ని రాష్ట్రాల్లో రోజువారీ కూలీ డబ్బులు ఇస్తూ సర్వే చేయిస్తున్నారు.

140 క్లస్టర్లు.. 10.58 లక్షల ఎకరాల్లో సాగు..

నల్లగొండ జిల్లాలో 140 క్లస్టర్లు ఉండగా, 3 నుంచి 6 గ్రామాలను కలిపి ఒక క్లస్టర్గా ఏర్పాటు చేశారు. మొత్తం 140 మంది ఏఈఓలు ఉండగా ఒక క్లస్టర్లో 5 వేల ఎకరాలు ఉండాలి కానీ నల్లగొండ జిల్లాలో మాత్రం ఒక క్లస్టర్లో 5000 నుండి 18500 ఎకరాలు ఉన్నట్లు ఏఈవోలు పేర్కొంటున్నారు. జిల్లాలో వానాకాలం సీజన్లో మొత్తం 10.58 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి 5,12,802 ఎకరాలు, పత్తి 5,45,771, జొన్నలు 227 ఎకరాలు, కందులు 2479 ఎకరాలు, సజ్జలు 9 ఎకరాలు, మొక్కజొన్న 9 ఎకరాలు, ఆముదం 12 ఎకరాలు, వేరుశనగ 52 ఎకరాలు, వివిధ రకాల ఉద్యానవన పంటలు జిల్లావ్యాప్తంగా 10 వేల ఎకరాల్లో సాగయ్యాయి.

సౌకర్యాలు లేమి..

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ క్రాఫ్ సర్వే చేయమంటుంది కానీ కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల సర్వే చేయలేకపోతున్నామని ఏఈఓలు పేర్కొంటున్నారు. పక్క రాష్ట్రాలలో ప్రైవేట్ ఏజెన్సీతో సర్వే చేపిస్తూ ఉంటే ఇక్కడ మాత్రం ఏఈవోలతో సర్వే చేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇక్కడ సౌకర్యాలు లేవు. 2018లో ట్యాబ్‌లు ఇస్తే అవి పని చేయడం లేదని, సరైన మొబైల్ సదుపాయము లేవని వాపోతున్నారు. 5జి నెట్వర్క్ సౌకర్యం లేదు. కొన్ని క్లస్టర్లలో ప్రభుత్వా నిబంధన ప్రకారం 5 వేల ఎకరాలకు బదులు 18,500 ఎకరాలలో సర్వే చేయమంటున్నారు. నల్లగొండ జిల్లాల్లో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. ఫీల్డ్ లెవల్లో అసిస్టెంట్లను ఇవ్వాలని చెప్పిన ఇవ్వడంలేదని ఆవేదన చెందుతున్నారు.

నేడు కలెక్టర్ దృష్టికి..

డిజిటల్ సర్వే విషయమై కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయని పక్షంలో తాము సర్వేను చేయలేమని కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని గత ఐదు రోజుల క్రితమే జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన ఏఈఓల సంఘం నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఎస్ భవనంలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. కాగా నేడు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించనున్నారు. జిల్లా కేంద్రంలోని దుప్పలపల్లి రోడ్లో గల రైతు వేదికలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఈఓ లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నారు.

కొత్త ఫోన్లు ఇవ్వాలి : ఎన్. సత్యనారాయణ (ఏఈఓల సంఘం జిల్లా అధ్యక్షులు)

మూడేళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు పాడైపోయాయి. ఏఈఓలు సొంత ఫోన్లతోనే సర్వే చేయాల్సి వస్తోంది. డిజిటల్ సర్వేను 5 వేల ఎకరాలకు తగ్గించి, రైతులను భాగస్వాములు చేయాలి. అలాగే కొత్త ఫోన్లు ఇచ్చి సహాయకులను ఏర్పాటు చేయాలి. కావలసిన నెట్వర్క్ సదుపాయాన్ని కూడా కల్పించాలి.

ఉద్యోగుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమిస్తాం

- టీజీవోఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉద్యోగుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమిస్తామని టీజీవోఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం నల్గొండలోని జెడ్పీ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డీఏలు, నూతన పీఆర్సి, సీపీఎస్ రద్దు అంశాల పైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అధికారుల సస్పెన్షన్ అంశం రాష్ట్రవ్యాప్తంగా అగ్గిరాజుకుందని తెలిపారు. కొంతమంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సిఎస్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా ముజుబుద్దిన్, జిల్లా అధ్యక్షునిగా మసక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా చరిత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాలరాజురెడ్డి, జిల్లా కోశాధికారిగా సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా అమరేందర్ గౌడ్, ఇస్మాయిల్, వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా ఎన్. పరమేష్, ప్రసన్న కుమార్ మరి కొంతమంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిజిఒస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్, జడ్పీ సీఈవో ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాసమూర్తి, సీనియర్ నాయకులు మోహన్ రావు, రాష్ట్ర నాయకులు బట్టు గోపి,టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి, మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, ఎన్నికల అధికారులు జి. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆసరా..ఏది?



- పింఛన్ల కోసం ఎదిరిచూపులు
- నేటితో ముగియనున్న నెల
- జిల్లాలో 2,06,744 మంది లబ్ధిదారులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పింఛన్ డబ్బుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. జిల్లాలో ఈ నెలకు సంబంధించిన పింఛన్ ఇప్పటికీ రాలేదు. జిల్లావ్యాప్తంగా వృద్ధాప్య వితంతు, వికలాంగులు, గీత, చేనేత, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్ ఇలా మొత్తం 9 రకాల పింఛన్ దారులు మొత్తం 2,06,744 మంది ఉన్నారు. వీరికి ప్రతి నెల సుమారు రూ.50 కోట్లు పింఛన్ రూపంలో అందుతోంది. వీటిని ప్రతినెల 1వ తేదీ నుంచి 5 వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా 10 నుండి 20 తారీకు మధ్యల వచ్చే పెన్షన్ ఈసారి నెల గడిచిపోతున్న లబ్దిదారులకు చేరలేదు. అయితే రేపటితో సెప్టెంబర్ నెల ముగుస్తున్నా ఇప్పటికీ అందకపోవడంతో నిత్యం పంచాయతీ కార్యాలయాలు, పోస్టాఫీస్, బ్యాంకుల చుట్టూ లబ్దిదారులు తిరుగుతున్నారు.

అత్యధికంగా వితంతు పింఛన్లు..

జిల్లావ్యాప్తంగా అన్నిరకాల పింఛన్లు 206744 ఉండగా, అందులో అత్యధికంగా వితంతు పింఛన్లు 80,213 ఉన్నాయి. అలాగే 2వ స్థానంలో వృద్ధులు 73,759 ఉన్నారు. కాగా వికలాంగుల పెన్షన్లు 30845, చేనేత 3023, గీత కార్మికులు 7899, ఒంటరి మహిళలు 7652, ఆర్ట్ పెన్షన్లు 2079, ఫైలేరియా 1078, డయాలసిస్ 193 పెన్షన్లు ఉన్నాయి.

పింఛన్ డబుల్.. ఎప్పుడో ?

తాము అధికారంలోకి రాగానే ప్రస్తుతం ఇస్తున్న పింఛను రెండింతల ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఇచ్చిన హామీని అమలు చేస్తే జిల్లాలో 206744 మంది లబ్దిదారులకు రూ. 100 కోట్లు అవుతుంది. కాగా ఇచ్చే పింఛన్ నెలనెల సకాలంలో ఇస్తే ఎన్నో అవసరాలకు ఉపయోగ పడుతాయని పింఛన్దారులు వాపోతున్నారు.

ఆరు గ్యారంటీలను విస్మరించిన ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పథకాలను ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీల అమలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. 6 గ్యారంటీల అమలు చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ ఇప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ప్రతి పంటకు సకాలంలో సాగునీరు అందించేదని పేర్కొన్నారు. రేవంత్ ప్రభుత్వం రావాల్సిన కృష్ణ నీటిని తేలేక పోవడమే కాకుండా ఆ నీటిని సైతం ఆంధ్రకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఇండ్లను సైతం హైడ్రా పేరుతో కూలుస్తున్నారని పేదల ఉసురు రేవంత్ రెడ్డికి తగులుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు పెండెం సదానందం, రాచకొండ వెంకన్న గౌడ్, చింతమల్ల శ్రీను పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లాలో సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజలు లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, వారిని ప్రభుత్వం కాపాడి ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం రాత్రి అనంతారం గ్రామంలో, ఆదివారం జీకే అన్నారం గ్రామాల్లో సీపీఐ(ఎం) శాఖా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు వారు హాజరై మాట్లాడారు. ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం పరిశుభ్రత పారిశుద్ధ్యం పనులను నిధులు కేటాయించి గ్రామాలలో మురికి కాలువలు చెట్లు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కొత్తపాలెం నుండి అనంతారం వరకు రోడ్డుకి ఇరువైపులా చెట్లు మూసుకొని ప్రజలు ప్రయాణించే పరిస్థితి లేదన్నారు. జీకే అన్నారం గ్రామంలో మురుగు కాలువలు తీయక పూడిపోయి దోమలు, ఈగలతో కంపు కొడుతున్నాయని తెలిపారు. గ్రామాలలో వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేయుటకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని పేర్కొన్నారు. నేటి వరకు ఒక్క సంక్షేమ పథకం అమలు కోసం ప్రయత్నం చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మహాసభలలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపురాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, రుద్రాక్ష రాములు, నాంచారమ్మ, కొండ అంజయ్య, కొండ రాములు, తండు శంకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన గ్రామ కార్యదర్శిగా రుద్రాక్షి రాములు, జీకే అన్నారం గ్రామ కార్యదర్శిగా తండు శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సంక్షిప్త వార్తలు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నమ్ముల విజయ్ నాయనమ్మ నమ్ముల సత్యమ్మ అనారోగ్యంతో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన జోగు కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వేముల పుష్ప ఆమె వెంట కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు.

- **కేతపల్లి:** కేతపల్లి మండలం కొప్పోలు గ్రామానికి చెందిన గుండాల నాగయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. అతని మృతదేహంపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- **నల్లగొండ క్లాక్ టవర్:** నల్లగొండ పట్టణంలో కుక్కల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. మున్సిపల్ కార్యాలయం సందులో కుక్కల గుంపులు, నల్గొండ పట్టణంలో ఎక్కడ చూసినా ఇలాంటి కుక్కల గుంపులు దర్శనమిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ పాలకవర్గం కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- **నకిరేకల్:** కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుక్క ఆనందం ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య, 18వ వార్డు కౌన్సిలర్ దైద స్వప్న మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మహిళ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందన్నారు. ఈ సభ్యత్వ నమోదుకు మహిళల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు సభ్యత్వాలు స్వీకరించారు.
- నకిరేకల్ పట్టణానికి చెందిన గట్టు శ్యాంసుందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్ఎన్ స్వామి కిడ్స్ అండ్ మెన్స్ వేర్ దుకాణాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని గట్టు శ్యాంసుందర్, మల్లీశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాగర్ మున్సిపాలిటీలో సీసీరోడ్ల పనులు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం నాగార్జునసాగర్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో సీసీరోడ్ల పనులను సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సహకారంతో సీసీ రోడ్ల పనులను జెడ్పీ మాజీ వైస్‌చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మెన తిరుమల కొండ అన్నపూర్ణ, ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వార్డు కాలనీ వాసవిలు మాట్లాడుతూ కొన్నేండ్ల నుండి ఈ రోడ్డు కోసం ఎదురు చూశామని ఎంతోమంది అధికారుల దగ్గరికి తిరిగామన్నారు.ఎన్నో ఇబ్బందులు పడ్డామని మాయొక్క బాధలు విన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి వెంటనే సీసీ రోడ్లు మంజూరు, చేయించడం, చాలా సంతోషకరంగా ఉందన్నారు.ఆరో వార్డు కాలనీ ప్రజలు ఎంఎల్ఏకు, చైర్మెన్, వైస్‌చైర్మెన్, కమిషనర్, కౌన్సిలర్ ఇర్లరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, 5 వ వార్డు కౌన్సిలర్ హీరకార్ రమేష్జీ, కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, కాంట్రాక్ట్ సీతారాంనాయక్, మంద కిషోర్,చిత్రంశ్యాము,పిట్ట సైదులు, లక్ష్మయ్య వెంకటేశ్వర్లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి

- బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్‌నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం విద్యాశాఖ తీసుకువచ్చిన అసంబద్ధ జీవో 25ను రద్దు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అధికారులు జీవో సవరణ చేసి అమలుచేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్‌నాయక్ కోరారు.ఆదివారం మిర్యాలగూడలో ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడంతో మూతపడ్డాయన్నారు.ముఖ్యమంత్రి సూచించిన మేరకు అన్ని మారుమూల గ్రామాల్లో పాఠశాలలు నడిచేందుకు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతిని ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.తద్వారా ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయని విద్యార్థుల సంఖ్య పాఠశాలలో పెరిగే అవకాశం ఉందని చెప్పారు.అదేవిధంగా విద్య శాఖలో ఖాళీగా ఉన్న 620 ఎంఈఓ పోస్టు,48 డిప్యూటీ ఈవో పోస్టులు,1300 డైట్, బిఈడి కళాశాల అధ్యాపక పోస్టు,1600 జూనియర్ కళాశాల లెక్చరర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళీ విద్యాశాఖ బలోపేతం,ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రమేష్,శ్రీను,లాలు,నెహ్రూ, మక్ల తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ముస్లిముల అభివృద్ధి కోసం కృషి చేయాలని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ఇదారత్ అకామాత మైనార్టీ సమావేశ మందిరంలో (యుఎంఎంఆర్ఓ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పలుఅంశాలపై చర్చించారు. ముస్లిం యువతకు ఉపాధి అవకాశాల యూనిట్‌లను నిర్వహించుకోవడం, ముస్లిం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం సమస్యలపై ప్రజలతో సంతకాల సేకరణ చేయడం, వక్ఫ్ ఆస్తులను, భూములను ముస్లిం యువతకు ఉపాధికోసం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం, వంటి ప్రధాన తీర్మాణాలు చేశారు. రాబోవు రోజులలో ఈ తీర్మానలపై మరిన్ని సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, అధ్యక్షులు సయ్యేద్ తాజోద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రియాజోద్దీన్, హజ్ కమిటీ అధ్యక్షులు సయ్యేద్, విద్యావంతుల కమిటీ అధ్యక్షులు జాఫర్, న్యాయవాది మసీయొద్దీన్, అన్సారీ డాక్టర్, కాంగ్రెస్ నాయకులు షఫీ నవాజ్, మేవా జాతీయ కౌన్సిల్ సభ్యుడు షేక్ చాంద్ పాషా, జఖాత్ కమిటీ మెంబెర్ ఎస్ డి. కలీం, హష్మీ ఇంజనీర్ సయ్యద్, గాఫూర్ సాబ్,యండి. రఫీ, బీయస్పి నాయకులు, కమిటీ సభ్యులు చాంద్ పాషా పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరై మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని శ్రీరామ్ పల్లి గ్రామానికి చెందిన పాక్స్ వైస్‌చైర్మెన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి మాతృ మూర్తి గజ్జెల కమలమ్మ దశదిన కర్మకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మెన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడవల్లి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ ఎంపీపీ అను ముల ఏడుకొండలు, మండల ప్రధాన కార్యదర్శి పోతు గంటి తిరుమలేష్, పగడాల పెద్దిరాజు, నాసర్ రెడ్డి, నాగేండ్ల వెంకట్ రెడ్డి, మేకల కార్తీక్ గౌడ్, యూత్ అధ్యక్షులు రమేష్ నాయక్ మాజీ వీరబోయిన మల్లికార్జున్, బాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామాంజీ తదితరులు పాల్గొన్నారు.

'గొప్ప విద్యాదాత సత్తార్'



నవతెలంగాణ-సూర్యాపేట

ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించిన గొప్ప విద్యాదాత సత్తార్ అని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆడిటోరియంలో జరిగిన సత్తార్ సార్ సంతాపసభలో ఆయన మాట్లాడారు. సత్తార్ సార్ దగ్గర తాను చదువుకున్నది కొంతకాలమే అయినప్పటికీ ఆయనుంచి ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. సత్తార్ సార్ కు లెక్కలు చెప్పడం తప్ప తన జీవితంలో లెక్కలేసుకోలేదన్నారు. అందుకే ఆయన చివరి శ్వాస వరకు సాధారణ జీవితమే గడిపారన్నారు. ఈ సందర్భంగా సత్తార్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు గోపాగాని వెంకట నారాయణ గౌడ్, దేగల జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ గ్రంధాలయా జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ తాహెర్, సువెన్ కంపెనీ మేనేజర్ వెంకటరెడ్డి, బూర రాములు పాల్గొన్నారు.

నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం



నవతెలంగాణ-అర్వపల్లి

నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్ట జీవుల హక్కుల కోసం ఉద్యమించేది సీపీఐ(ఎం) మాత్రమే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభకు హాజరై ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్నవ్యవసాయ కార్మికుల, రైతుల హక్కుల కోసం నిరంతరం ఉద్యమాలు చేసేది సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఆదుకోవాలని కోరారు. ఇంతకుముందు పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఈర్ల వెంకన్న జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వజ్జే శ్రీను, ఎల్లేంల అవిలయ్య అబుల్ వజ్జ సైదులు సంపత్ వెంకన్న మద్ది రాజయ్య బొల్లం జానయ్య సింహాద్రి నాగయ్య రాములు లింగయ్య ఈర్ల నవీన్ కునుకుట్ల మహేష్ ఎల్లేంల మహేష్ పాల్గొన్నారు.

'స్థానిక' పోరుకు సిద్ధమౌతున్న గ్రామాలు

- గ్రామాల, వార్డుల వారీగా జాబితా రెడీ
- గ్రామాల్లో పోటీదారులు, ఆశావహుల సందడి వాతావరణం
- ఫిబ్రవరితో ముగిసిన సర్పంచ్‌ల పదవీకాలం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తులో భాగంగా వార్డుల వారీగా జాబితా రెడీచేసి ఆయా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసింది. దీంతో గ్రామాలు పోరుకు సిద్ధమైనాయి. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నెల 13న ఓటర్ ముసాయిదాను విడుదల చేశారు. 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. 18న జిల్లా స్థాయిలో 19న మండల స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈనెల 28న వార్డుల వారీగా ఓటర్ తుది జాబితాను ప్రకటించారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. గ్రామాల్లో సర్పంచ్ వార్డుమెంబర్లు, ఎంపీటీసీ, జడ్పిటిసి లకు పోటీచేయడానికి ఆశావాహులు సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవికాలం ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసింది. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ఇటీవల నియోజకవర్గంలో వచ్చిన వరదలకు నాయకులు బాధితులకు వంట సరుకులు ఇస్తూ యువతను ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్ణయించిన తాము పోటీలో ఉంటామని సంకేతాలు ఇస్తున్నారు. అధికార పార్టీలోకి ప్రతిపక్ష పార్టీలు కూడా చేరడంతో ఆయా గ్రామాలలో నలుగురైదుగురు పోటీలు పడే పరిస్థితి నెలకొన్నది. స్థానిక ఎమ్మెల్యే తమ కంటే తమ వర్గానికి సపోర్ట్ చేస్తున్నారు అని కొందరు వ్యక్తులు ప్రచారం మొదలుపెట్టారు. పండుగల సందర్భంగా అధికార పార్టీ నాయకులతో పాటు పోటీదారుల సందడి కనిపిస్తుంది. ఇటీవల జరిగిన రెండు



విడతల రుణమాఫీ కార్యక్రమంతో ఆయా గ్రామాలలో రుణమాఫీ అయిన రైతులను కలిసి అధికార పార్టీ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. కానీ సాగర్ కాలువకు గండి కూర్చోడంలో అధికారులు వైఫల్యం చెందడంతో అధికార పార్టీ కొంత మేరకు కోపంగా రైతులు ఉన్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఆయా గ్రామాలలో వరద నష్టపరిహారం ఇవ్వడం లేదని అధికార పార్టీపై నిరసనలు వెల్లువెత్తాయి. దీనివల్ల ఓటు బ్యాంకింగ్ ఏమన్నా తగ్గిందా ఏమోనని చర్చలు గ్రామాలలో జోరందుకున్నాయి. ఏది ఏమైనా గానీ గ్రామాలను ఎన్నికల పోరుకు అధికారులు సిద్ధం చేశారు.

గ్రామాల వారీగా ఓటర్ జాబితా..

గ్రామాల వారీగా ఓటర్ జాబితాలను అధికారులు అన్ని గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు. కోదాడ మండల గ్రామాల వారీగా అడ్లూరు గ్రామంలో 8 వార్డులకు గాను పురుషులు 377, స్త్రీలు 383 మొత్తం 760 ఓటర్లు ఉన్నారు. అల్వాల్ పురం గ్రామం 8 వార్డులకు గాను పురుషులు 397 శ్రీలు 434 మొత్తం 831 మంది ఓటర్లు ఉన్నారు. బిఖ్య తండా గ్రామంలో 8 వార్డులు ఉండగా పురుషులు 546, స్త్రీలు 540 మొత్తం 1086 మంది ఓటర్లు ఉన్నారు. చిమ్మిర్యాల గ్రామంలో 10 వార్డులకు గాను పురుషులు 775, స్త్రీలు 885, మొత్తం1660 మంది ఓటర్లు ఉన్నారు. ద్వారకుంట గ్రామం లో 12 వార్డులకు గాను 1409 పురుషులు, స్త్రీలు 1513, మొత్తం 2922 మంది ఓటర్లు ఉన్నారు. గణపవరం గ్రామంలో 12 వార్డులకు గాను పురుషులు 1768, స్త్రీలు 1848, మొత్తం 3616 మంది ఓటర్లు ఉన్నారు. గుడిబండ గ్రామంలో 12 వార్డులకు గాను పురుషులు 1799, స్త్రీలు 1956, మొత్తం 3755 మంది ఓటర్లు ఉన్నారు. కాపుగల్లు గ్రామంలో 12 వార్డులకు గాను పురుషులు 1987, స్త్రీలు 2041, మొత్తం 4028 మంది ఓటర్లు ఉన్నారు. కూచిపూడి గ్రామంలో 10 వార్డులకు గాను పురుషులు 1013, స్త్రీలు 1070, మొత్తం 2083 మంది ఓటర్లు ఉన్నారు. కూచిపూడి తండా గ్రామంలో 8 వార్డులకు గాను పురుషులు 271, స్త్రీలు 283, మొత్తం 554 మంది ఓటర్లు ఉన్నారు. మంగలి తండా గ్రామంలో 7 వార్డులకు గాను పురుషులు 383, స్త్రీలు 420, మొత్తం 803 మంది ఓటర్లు ఉన్నారు. నల్ల బండ గూడెం గ్రామంలో 12 వార్డులకు గాను పురుషులు 1288, స్త్రీలు 1284, మొత్తం 2572 మంది ఓటర్లు ఉన్నారు. రామలక్ష్మి పురం గ్రామంలో 8 వార్డులకు గాను పురుషులు 1248, స్త్రీలు 1330, మొత్తం 2578 మంది ఓటర్లు ఉన్నారు. యర్రవరం గ్రామంలో 8 వార్డులకు గాను పురుషులు 603, స్త్రీలు 633, మొత్తం 1236 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలోని పురుషులు 15,239 మంది ఉండగా స్త్రీలు 16139 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లు 31,378 మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో స్త్రీల కన్నా పురుషులు 900 మంది ఓటర్లు అధికంగా ఉన్నారు. కోదాడ మండలంలో కాపుగల్లు గ్రామం 4028 ఓట్లు ఉండగా, అత్యల్పంగా కూచిపూడి తండా 554 ఓట్లు మాత్రమే ఉన్నాయి.

మండల మహాసభను విజయవంతం చేయాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

ఎనిమిదవ మండల మహాసభను ప్రతి ఒక్క సీపీఐ(ఎం) కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో 8వ మండల మహాసభల పోస్టర్లు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 10వ తేదీన మండలంలోని మాధవ గూడెం గ్రామంలో జరిగే మహాసభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు అనారోగ్య సమస్యలతో ఉన్నందున పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు ఎల్లప్పుడూ సీపీఐ(ఎం) అండగా ఉంటుందని మనోధైర్యాన్ని తెలిపారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు బత్తిని వెంకటయ్య బుడిగం రామారావు గద్దపాటి కిరణ్ యాదాల వీరస్వామి భాష్యం లింగ మల్లయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య దేవాలయం సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామ శివారులోని శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి నవోదయ విద్యార్థులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర విశిష్టతను సౌర ఆరాధకులు క్షేత్ర వ్యవస్థాపకులు జనార్ధనస్వామి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఘనపురం నరేష్ వికాస్ పాండే అంకిత్పాండే శ్రీరామ్ పాండే పాల్గొన్నారు.

ఎర్రజెండాకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకురావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎంవిఎన్ భవనంలో చిత్రం భద్రమ్మ అధ్యక్షతన జరిగిన టూ టౌన్ పరిధిలోని వాణిజ్య భవన్ సెంటర్ సీపీఐఎం శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక రకాల పోరాటాలు నిర్వహించిన చరిత్ర పార్టీకి ఉందన్నారు. కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల,హమలీల వ్యవసాయ మార్కెట్ హమలి,డబ్బా,స్వీపర్ల, మునిసిపల్ కార్మికుల, అంగన్వాడీ, ఆశ కార్యకర్తల, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పేదల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించి ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐ(ఎం)కె ఉందన్నారు. గతంలో ఏడు కౌన్సిలర్ స్థానాలు గెలుచుకొని పట్టణ ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్న పార్టీకి పూర్వవైభవాన్ని తెచ్చే విధంగా పార్టీ సభ్యులు శ్రేణులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సీపీఐ(ఎం) వాణిజ్య భవన్ సెంటర్ శాఖ కార్యదర్శిగా బొమ్మిడి లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి,మట్టిపెల్లి సైదులు, శాఖ నాయకులు బోళ్ల సోమిరెడ్డి, గోగుల సురేష్, ఉపేందర్, అవిరేనుల మమత,గోగుల జ్యోతి,ధనలక్ష్మి,సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు. టు టౌన్ పరిధిలోని వాణిజ్య భవన్ సెంటర్ సీపీఐ(ఎం) నూతన శాఖ కార్యదర్శి గా బొమ్మిడి లక్ష్మీనారాయణ (బి.ఎల్) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పితృవియోగం

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో పురుషోత్తమ్‌రెడ్డి తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీమంత్రి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, మందుల సామెల్,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. పురుషోత్తమ్‌రెడ్డి సేవలను స్మరించుకోవడంతో పాటు ఉత్తమ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్‌లోని మహాప్రస్థానం శ్మశానవాటికలో సాయంత్రం పురుషోత్తంరెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

నవతెలంగాణ-మద్దిరాల

భూతగాదాల విషయంలో పురుగుల మందు తాగి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కుక్కడం ఆవాస ప్రాంతమైన రాజగాని తండాలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాగానీ తండాకు చెందిన లకావత్ శ్రీను(26) గత కొంతకాలంగా లకావత్ రెడ్యా లకావత్ రవి లకావత్ సురేష్ మధ్య భూతగాదాల జరుగుతున్నవి. పలుమార్లు పంచాయతీ తీర్మాణం చేసినా ఫలితం లేకపోవడంతో మనస్థాపం చెంది శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి కుమార్తె లావణ్య(3), కుమారుడు(1) ఉన్నాడు. భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీను నాయక్ తెలిపారు. వారితో ఎస్ఐ వీరన్న ఏడుకొండలు ఉన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ 5వ జిల్లా మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య



నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల జరిగిన బదిలీ కౌన్సిలింగ్‌లో బదిలీ అయి రిలీవ్ కానటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే జంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జే ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు నన్నపోయిన సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. వెబ్ కౌన్సిలింగ్‌లో జరిగిన పొరపాట్ల వలన నష్టపోయిన ఉపాధ్యాయుల న్యాయమైన అప్పీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న మూడు డిఏలను వెంటనే ప్రకటించాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న సప్లమెంటరీ బిల్స్ ను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం లోని అసంబద్ధమైన అంశాల వలన విద్యావ్యవస్థ కాషాయీకరణ వైపు వెళ్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి రోజు సమావేశాల ప్రారంభంలో జాతీయ పతాకావిష్కరణ, ఎస్టిఎఫ్ఐ, టీఎస్ యుటిఎఫ్ పతాకావిష్కరణలను పి నరసరాజు, ఎం ఉపేందర్‌రెడ్డి, వై వెంకటేశ్వర్లు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాల వెంకటేశం, సిఐటియు జిల్లా అధ్యక్షులు నెమ్మది వెంకటేశ్వర్లు, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఏ మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, కెవిపిఎస్ జిల్లా బాధ్యులు కోట గోపి, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య, ప్రధాన కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,అరుణ భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు జే కమల, టీఎస్ యుటిఎఫ్ పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె సయ్యద్, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి సి హెచ్ వీరారెడ్డి, ఆర్ దామోదర్ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి రంగారావు జీవితం భావితరాలకు ఆదర్శం

- మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పెద్దిరెడ్డి రంగారావు జీవితం ఎందరికో ఆదర్శం అనుసరణీయమని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత జరిగిన రంగారావు దశమ వర్ధంతి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. సభాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీలో సుదీర్ఘ కాలం నాయకుడిగా ఉన్న పెద్దిరెడ్డి రంగారావు ఎందరో కార్మికుల జీవితాలలో వెలుగులు నింపారని పేర్కొన్నారు. టూరిజం కార్పోరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రంగారావు స్వార్థం లేని నాయకుడిగా పని చేయటం మరువలేనిదని పేర్కొన్నారు. శాసనమండలి మాజీ సభాపతి నేతి విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ రంగారావు కార్మికుడిగా పారిశ్రామికవేత్తగా రెండు పాత్రలను సమర్థవంతంగా పోషించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, సీపీఐ కేంద్ర సభ్యులు కె వి ఎల్, మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు వై వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ నంతుల మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, చామల అశోక్, రైస్ మిల్లర్లు బోనాల రవీందర్, కక్కిరేని చంద్రశేఖర్, గజ్జల జనార్ధన్, ఉప్పల సూర్యనారాయణ ,ట్రేడ్ యూనియన్ నాయకులు సత్తిరెడ్డి ,శాంతయ్య ,సైదులు బూర వెంకటేశ్వర్లు, దోరపల్లి శంకర్ , కౌన్సిలర్లు సుంకర రమేష్, జ్యోతి కర్ణాకర్ సూర్యాపేట చెందిన పలు ట్రేడ్ యూనియన్ సంఘాలు పాల్గొన్నాయి. దశమ సంస్మరణ సభను రంగారావు కుమారులు పెద్దిరెడ్డి గణేష్ ,పెద్దిరెడ్డి రాజా, చంద్రశేఖర్ ,వెంకటకృష్ణ, అల్లుళ్ళు తలారి ప్రసాద్, బోలి శెట్టి మధు నిర్వహించారు.

..సంక్షిప్త వార్తలు..

నూతనకల్: ఇటీవల మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన బయ్య గురువయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచన మేరకు తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు మృతుని కుటుంబ సభ్యులను పరామార్శించి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర రావు . బిఆర్ఎస్ నాయకులు బయ్య లింగయ్య, గాజుల ఉపేందర్ బొడ్డు వెంకన్న,గాజుల ఆంధ్రయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ప్రవీణ్,బయ్య గంగయ్య, గాజుల నర్సయ్య(విజయ్), సంకి పాంచి తదితరులు పాల్గొన్నారు

- నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పుష్పలత గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని జనం కోసం మనం గ్రూప్ సభ్యులు ఆదివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఆమె ఆర్థిక సమస్యలతో పేదరికం వల్ల మందులకు కూడా డబ్బుల లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని సహాయం చేసినట్లు తెలిపారు నిస్సహాయులకు, పేదలకు సహాయం చేయడమే గ్రూప్ లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రేసు రవి, గంట నాగన్న, ఉడుగుల మురళి, గద్దం జానయ్య తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి ఎన్ పురుషోత్తం రెడ్డి మృతిచెందగా.. టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ హైదరాబాదులో వారి నివాసంలో నివాళులర్పించారు.

మద్దిరాల: విద్యుద్ఘాతానికి గురై గేదె మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొంటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పొన్నం చిన్న గండయ్య గేదెను రోజు మాదిరిగా మేత మేసే క్రమంలో స్టార్టర్ వద్ద ఉన్న విద్యుత్ వైరు తెగి గేదపై పడడంతో ప్రమాదవశాత్తు షాకు గురై గేదె అక్కడికక్కడే మృతి చెందింది అని సుమారు 50 వేల రూపాయల గేద మృతిచెందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

తిరుమలగిరి: పద్మావతి పారామెడికల్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపల్ పాలబిందల శ్రీనివాసులు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థిని విద్యార్థులకు పద్మావతి పారామెడికల్ కళాశాల అందుబాటులో ఉన్నదని, మా కళాశాలలో ఉన్న డిప్లమా కోర్సులు డిఎంపిహెచ్ఎ, డిఎంఎల్‌టి, డిఎంఎస్‌టి, డిఆర్‌జిఏ, డిఈసిజి, డిఏఎన్ఎస్, డిఎంఐటి, డిఓఏ గల కోర్సులు కలవని 2024 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు పారామెడికల్ విద్యకై పద్మావతి పారామెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందగలరని తెలిపారు. సమాచారం కోసం 9704965390, 9398297769 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రజాపోరాటాల సారథి సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె



ప్రజా పోరాటాల రథసారథి సీపీఐ(ఎం) అని భవిష్యత్తులో రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మోతె మండల కేంద్రంలో ఎల్లబోయిన రామ్మోహన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు రాజీనామా చేసి సీపీఐ(ఎం) ప్రజాసంఘాలలో ఐదు కుటుంబాలు చేరాయి. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాలకు ఆకర్షితులై అనేకమంది పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొరతల కృష్ణ మేకల ఉపేందర్ అండం వెంకటేశ్వర్లు నాగయ్య గూడెం గ్రామానికి చెందిన బోర్రాజు వెంకన్న శ్రీను ఉన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూర్ గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యు లు ఏసు చర్లపల్లి మల్లయ్య గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

ఆవోపా కార్యక్రమాలు అభినందనీయం

- జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



నవతెలంగాణ-కోదాడటౌన్

సామాజిక సేవా కార్యక్రమాలలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉంటుందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పేర్కొన్నారు. కోదాడ అవోపా 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక గుడు గుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా తమ సంస్థ నుండి వృద్ధులకు పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 48 మంది విద్యార్థులకు విద్యా నిధి నుండి సహకారం అందించడమే కాక పలు కోర్సులలో ఆధిక్యత కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. పదిమంది వృద్ధులకు పెన్షన్లను అందజేశామన్నారు. అనంతరం 2024-26 సంవత్సరానికి ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గం ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశవరావు జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు వంగవీటి లోకేష్ బొగ్గరపు రామ్మూర్తి చారుగుండ్ల రాజశేఖర్ ఓరుగంటి శ్రీనివాసరావు స్వామి శ్రీనివాసరావు గరినే కోటేశ్వరరావు ఓరుగంటి ప్రభాకర్ గరినే శ్రీధర్ పెనుగొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి'



నవతెలంగాణ-సూర్యాపేట

ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి అని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగోని వెంకట్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మనుషులు వీడి దశాబ్దాలు గడిచినా మనస్సులు కలవాలని ఏర్పాటు చేసుకునే సమ్మేళనమే ఆత్మీయమని అభిప్రాయ పడ్డారు. వ్యక్తులు మారుతూ ఉంటారు కానీ వ్యవస్థలను మార్చలేమని, అందుకు మనమంతా వాటినే నమ్ముకొని ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా మున్ముందు ఎవరికి ఏటువంటి పరిస్థితుల్లోనైనా సమస్య తలెత్తితే ఇంతే దృఢ సంకల్పంతో పరిష్కారం చూపేందుకు కలిసి కట్టుగా ముందుకు సాగాలని పూర్వ విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులు బొక్క వీరారెడ్డి, ఎం.దీన్ దయాళ్ రెడ్డి, ఎం.సోమిరెడ్డి, మంజుల, లింగయ్య, వెంకట్ రెడ్డి, శ్యామ్, శరత్‌లు హాజరు కాగా విద్యార్థులు ఉపేందర్ రెడ్డి, దేవేందర్, రాజశేఖర్, చంద్రయ్య, లక్ష్మణ్, ఉమ, కవిత పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రజల సమస్యలపై సీపీఐ(ఎం) నిరంతరం ముందుండి పోరాడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శని ఆదివారాలలో తుంగతుర్తి మండలంలోని అన్నారం వెంపటి శాఖ మహాసభలకు హాజరై మాట్లాడారు. అవకాశవాద రాజకీయాలు డబ్బు మద్యం మాయలో జనాలను మభ్యపెట్టి ప్రజా సమస్యలను పక్కకు నెట్టి పబ్బం గడుపుతున్న వివిధ రాజకీయ పార్టీలను నిలదీసి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కువగా ఆధారపడుతున్న రైతులను ఇబ్బందిపడే చట్టాలను తీసుకొస్తుందని విద్యుత్ సంస్కరణల పేరుతో పెద్ద ఎత్తున చార్జీలను పెంచుతూ ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ఇప్పటికే రైతు భరోసా ఇవ్వలేదని రుణమాఫీ అందరికీ అందలేదని రేషన్ కార్డులు ఇండ్ల నిర్మాణం ఊసే లేదని అన్నారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని అమలు చేయడంలో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంతకుముందు శాఖ మహాసభ ప్రారంభం జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో సీపీఐ(ఎం) అమరులైన నాయకులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, పల్లా సుదర్శన్, జానయ్య, విష్ణుమూర్తి, ముత్తయ్య, నాగయ్య, గోవిందాచారి, సర్వయ్య పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి: సీఐ రామకృష్ణా రెడ్డి



నవతెలంగాణ-మునగాల

సామాజిక సేవ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శంకర్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ మరియు సనేలా హెల్త్ వారి సహకారంతో సామాజిక కార్యకర్త గంధం సైదులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు చేస్తున్న కార్యక్రమాలను సిఐ అభినందించా రు. ఈ సందర్భంగా 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ కె ఆర్ ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శంకర్,మాజీ ఎంఈఓ ఓరుగంటి రవి, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, ప్రముఖ లెక్చరర్ తాటికొండ శ్రీనివాస్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ శాఖమూరి అప్పారావు, చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

మామిడాల భానుచందర్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు, మామడాల భానుచందర్‌కు రాష్ట్రస్థాయిలో ఇటీవల రవీంద్రభారతిలో సన్మానించారు.కాగా ఆదివారం కొలను పాక గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ యువకులు కూడా ఆయన్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన కొండల్ యాదవ్, పగడాల రాజు పాల్గొన్నారు.



పార్థివ దేహానికి నివాళులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పురుషోత్తంరెడ్డి మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, దుంబాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాలం చెల్లిన బ్రిటీష్ కాలంనాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వాల సార్వభౌమత్వాలను పరిరక్షించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వంత పాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్న కాలం చెల్లిన బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ 18వ మహాసభ నాయకులు కూరెళ్ళ నర్సింహాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వాల వ్యక్తిగత విధానాలను రాష్ట్రాలకు ఆపాదిస్తూ స్థానిక రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను ధ్వంసం చేస్తుందన్నారని విమర్శించారు.ఇటీవల తమిళనాడు కేరళ, ఢిల్లీ, బెంగాల్, తెలంగాణ, గవర్నర్లు బీజేపీ ప్రభుత్వానికి వంత పాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూల్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని విమిర్శంచారు.రాజ్యాంగంపై ప్రమాణాలు చేసి రాజ్యాంగ విలువలని విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించారు.ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రభుత్వాలకు అంటగడుతూ మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. కాలం చెల్లిన గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, గ్రామ శాఖ కార్యదర్శి ఆవనగంటి నాగేష్, నాయకులు బర్ల బాబురావు, ఆవనగంటి స్వామి, ఎర్రోళ్ల నర్సింహ, పున్న దత్తాద్రి, అంకం మురళి, పాలేం అంజయ్య, బండ్ల పాండు, గూని లింగయ్య, కర్రెసంతోష్, తాటిపాముల మహేష్, ఆవనగంటి భిక్షం, కె.రాజలింగం, అవనగంటి మల్లేశం, స్వామి, సతీష్, పవన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



సిమెంట్ కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే ఆదాని గ్రూపు అంబుజా సిమెంట్ కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా రామన్నపేట పరిసర గ్రామాల ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీసభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ 13వ మహాసభ అమరవీరుల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభ ప్రారంభ సూచికగా పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల చిత్రపతాలకు జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామన్నపేట-కొమ్మాయిగూడెం రెవెన్యూ పరిధిలో లజిస్టిక్ పార్క్ పేరుతో రైతులను నమ్మించి ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా పర్యావరణం-ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీసే కాలుష్య సిమెంట్ పరిశ్రమ నిర్మించాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే దశాబ్దాల తరబడి ధర్మారెడ్డిపల్లి కాల్వ పూర్తి కాక రైతులు ఇబ్బంది పడుతుంటే వచ్చే అరకొర నీటిని కూడా పరిశ్రమకు వాడుకొని, పోరాడి సాధించుకున్న కాల్వ నీరు అందక రైతాంగం భూములను బీడుగా మారే ప్రమాదం ఉందన్నారు. అక్టోబర్ 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ మహాసభలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, ఎర్ర సుమలత, శాఖ కార్యదర్శి శానాగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవీందర్,



కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-రాజపేట

ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి రాజ్యాంగవిరుద్ధంగా మాట్లాడుతూ రెడ్డిజాతిని అవమాన పరుస్తూ కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విధానాలపై రెడ్డి జేఏసీ ఏర్పాటు చేసి త్వరలో కోర్టును ఆశ్రయిస్తామని రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డి స్పష్టం చేశారు.తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ వివిధ పోలీస్ స్టేషన్లలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లా డారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం రెడ్డి కులాల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొనసాగుతున్న అధికార కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే విషయాన్ని సోమిరెడ్డి గుర్తు చేశారు. రెడ్డి ఓట్లు, నాయకుల సహకారంతో గెలిచిన ఎమ్మెల్సీ పదవికు రాజీనామా చేయాలని కోరారు.



అనుమతి 16 ట్రిప్పులకు ఇసుక రవాణా 60 ట్రిప్పులు

- ఇష్టారాజ్యంగా ఇసుక మాఫియా దందా
- రెవెన్యూ అధికారులపై అనుమానం వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కుర్రారం రెవెన్యూ ప్రాంతంలోని వాగు నుండి అక్రమ ఇసుక దందా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో యథేచ్ఛగా కొనసాగుతుండగా శనివారం రెవెన్యూ, పోలీసుల విచారణలో మాఫియా దందా తెలుగులోకి వచ్చింది.శుక్రవారం నాలుగు ట్రాక్టర్ల ద్వారా నాలుగు చొప్పున 16 ఇసుక ట్రిప్పులు అనుమతి తీసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు దాదాపు 60 ట్రిప్పుల వరకు ఇసుక రవాణా ఇష్టం వచ్చినట్లుగా చేశారు. చెక్ డాం సమీపంలో నాలుగు అడుగులకు లోతుకుపైగా దాదాపు 50 మీటర్ల వరకు ఇసుకను పూర్తిగా రవాణా చేశారు. ఇంటి నిర్మాణం కోసం అర్జెంటుగా ఉంది అంటూ కొంతకాలం నుండి ఈ అక్రమ ఇసుక మాఫియా దందా కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ విషయాన్ని రైతులు గ్రామస్తులు మొత్తుకుంటున్నప్పటికీ అక్రమ ఇసుక దందా కొనసాగుతూనే ఉంది. వ్యవసాయ బావుల వద్ద, ఖాళీ ప్రదేశాలలో భారీ ఇసుకను డంప్ చేసి ఇతర జిల్లాలకు అక్రమంగా ఇసుక సరఫరా చేస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు.ఈదందాను బట్టి చూస్తే రెవెన్యూ అధికారుల పూర్తి అండదండలు ఉన్నాయంటూ రైతులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అడ్డగోలు ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటి పోవడం, వాగులు ఎండిపోవడం, భారీ గుంతలు ఏర్పడడం లాంటి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని రైతుల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై ఆర్ఐ నర్సింహులు విచారణ చేపట్టగా దొంగ ఇసుక వ్యాపారం ఎంత భారీగా జరుగుతుందో బయటపడింది.ఇంటి నిర్మాణం లేని చోట 30 ట్రాక్టర్లకు పైగా ఇసుక డంపు ఉండడం, వ్యవసాయ బావుల వద్ద కూడా ఇసుక నిలువలు ఉండడం, ప్రమాదకరంగా వాగులలో ఇసుక గుంతలు, చెక్ డ్యాం దగ్గర ఇసుకను తవ్వడం లాంటి అనేక విషయాలు ఆర్ఐ విచారణలో స్పష్టమయ్యాయి. పూర్తి వివరాలను నివేదిక రూపంలో అధికారులకు సమర్పించనున్నట్లు రెవెన్యూ అధికారులు చెప్పారు.కుర్రారంలో ఇసుక రవాణాకు ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వద్దని రెవెన్యూ పోలీసు అధికారులకు గ్రామస్తులు కోరగా ఇకనుండి అనుమతి ఇవ్వమని నాయబ్ తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.ఇసుక అక్రమ దందా వ్యవహారంపై బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



కొలనుపాక గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్‌వీ.ప్రసాద్ ఆస్పత్రి సిద్దిపేట నేత్ర పరీక్షాకేంద్రం, సనాతన ధర్మం సేవా సమితి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి, తీవ్ర కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్, అవసరమైన వారికి కండ్లజోడు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు, సనాతన ధర్మం సేవా సమితి బాధ్యులు రాజీవ్‌నేతి, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సిద్దిపేట బాధ్యులు వంశీధర్‌రావు తెలిపారు. కంటి వైద్య పరీక్షలకు దాదాపు 250 మంది హాజరైనట్లు చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి,ఐ క్యాంపునుద్దేశించి మాట్లాడారు.పాఠశాల ఆవరణలో, తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు.గంధమల్ల జాన్ పర్యవేక్షణలో ఐ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు స్వప్న, సనాతన ధర్మం సేవా సమితి బాధ్యులు, ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ సభ్యులు భారత్,సురాజ్, రాజు,ఆశా కార్యకర్తలు గంగుల లలిత,ఆకులమాధవి, మిరియాలస్వరూప పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని చిత్తాపురంకు చెందిన సర్వి కిరణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.11వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగు అంజిరెడ్డి, ఏనుగుమల్లారెడ్డి, ఏనుగురాంరెడ్డి, కందటి ఎల్లారెడ్డి, బీమగాని మచ్చగిరి, తుమ్మలధర్మారెడ్డి, నలబోలుఎల్లయ్య, నల్లబోలునర్సింహ, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి,కోడిమాల వెంకట్‌రెడ్డి, రాచమళ్ళఆంజనేయులు,కుండేస్వామి,సర్విసైదులు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలొచ్చిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలోని 700 సర్వే నెంబర్లో 105 మందికి పట్టాలు ఇచ్చిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. ఆదివారం తారకరామనగర్ 12వ శాఖ మహాసభ నిర్వహించగా మహాసభకు కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారకరామానగర్ ఏర్పడి 30 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి అభివృద్ధి కాలేదని కాలనీపై పాలకుల నిర్లక్ష్యం ఉన్నదన్నారు.తారకరామనగర్‌లో ఉన్న సమస్యలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ శాఖ మహాసభలో శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, సభ్యులు మామిడి భారతమ్మ ,వల్దాస్ జంగమ్మ, మద్దె బోయిన సుందరయ్య, తూర్పుంటి నరసమ్మ, బండారి నవనీత పాల్గొన్నారు.

మృతిచెందిన కుటుంబాలకు బీర్ల ఐలయ్య సంతాపం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో జడల చంద్రశేఖర్ గౌడ్, కుర్రారం గ్రామ సింగల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి తల్లి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జూకంట ఐలయ్య కుటుంబాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, పాండవుల బసవరాజ్, గౌరబక్కయ్య, నమిల కేదార్‌గౌడ్, ఇంజ నరేష్, టౌన్ అధ్యక్షుడు ఐరెని నవీన్‌కుమార్, వెంకటేష్,మసిరెడ్డి సురేందర్‌రెడ్డి, బొందుగుల పాల సంఘం చైర్మెన్ ఎల్లయ్య శ్రీరాములు సంతోష్,ఓబీసీ మండల్ అధ్యక్షుడు బొంత సుధాకర్,మాజీ సర్పంచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.



పటేల్‌గూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా పిక్క గణేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామ శాఖా నూతన కార్యదర్శిగా పిక్క గణేశ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అంతకుముందు జరిగిన మండల కమిటీ సమావేశంలో గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా పిక్క గణేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



రాయల సామేలు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన రాయల సామేలు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు.ఆదివారం మృతుని కుటుంబసభ్యులకు గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యులు సహకారంతో రూ.22 వేల ఆర్థికసాయం అందజేశారు.ఆపదలో అండగా నిలిచిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నానుబోతు మల్లేష్, రాయల భాస్కర్, తలపాక మహేష్, మందుల మల్లేష్, కంబాల మల్లేష్, తోట కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట వాగు పరిశీలన

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం బేగంపేట రేణిగుంట మధ్యలో ఉన్న వాగును ఆదివారం సిపిఐ బృందం పరిశీలించింది.ఆ పార్టీ మండల కార్యదర్శి చిగురుల లింగం మాట్లాడుతూ బేగంపేట రేణిగుంట మధ్యలో ఉన్న వాగు పైపులు కొట్టుకపోవడం వల్ల రాజపేటకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు కానీ ఇరిగేషన్ శాఖ అధికారులు కానీ వారం రోజులుగా స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బేగంపేట కార్యదర్శి మూల హరినాథ్,మూల పోచయ్య, బేగంపేట గ్రామస్తులు మూల రాములు, కొమ్ము యాదగిరి, బలిజే గూడెం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు

భువనగిరి: బహుజన్ సమాజ్ పార్టీని జిల్లాలో బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి గంధమాల లింగస్వామి, రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య కోరారు. ఆదివారం భువనగిరి లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బాసాని మహేందర్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులుగా గడ్డం వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమ్ము ప్రకాష్, జిల్లా కోశాధికారిగా సల్ల భిక్షపతి , జిల్లా కార్యదర్శిగా కోరబోయిన పాండు, ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జిగా మొరిగడి శ్రీశైలంగౌడ్, భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జిగా గుండు కృష్ణ గౌడ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్, భువనగిరి అసెంబ్లీ కోశాధికారిగా బండారు జహంగీర్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షులు సోమరిషి, పోచంపల్లి మండల అధ్యక్షుడు మీసాల సైదులు, బీబీనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి నర్సింగరావు, సీనియర్ నాయకులు బూడిద రాజకుమార్, జి. అశోక్ పాల్గొన్నారు.

రాజపేట : రాజాపేట మండలం రఘునాథపురం పదవ తరగతి విద్యార్థులకు గోవిజ్ఞాన పుస్తకాల పంపిణీ చేసి పరీక్ష నిర్వహించారు. 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా (ఆర్ఎస్ఎస్) విభాగ్ కోశాధికారి(వ్యవస్థ ప్రముఖ్) కమటం రమేష్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో గిడ్డంగుల్లో నిల్వ చేసిన వ్యవసాయ ఉత్పత్తులపై రుణాల పథకాలపై రైతు శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 30వ తేదీన మోత్కూరు మండలం, పాడిమట్ల గ్రామంలో రైతు వేదికల ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

భువనగిరికలెక్టరేట్ : భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో "సిలివేరు బాలయ్య మృతి చెందగా అతని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన గోపి రాజు తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిలివేరు మధు, సిలివేరు మహేందర్, సిలివేరు అశోక్, ఎస్ శివ, తిరుమలేష్, దుర్గాప్రసాద్, ఎస్ యాదయ్య,భిక్షపతి, సురేష్, బాబులు, ఎస్ లాలి, ఎస్ మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.DISTRICT JUDGE YADADRI-BHUVANAGIRI DISTRICT AT::BHONGIR
IA.No. 71 OF 2022
IN
O.S.No. 41 OF 2020

BETWEEN:-
Chandupatla Kolanupaka Anuradha & others
..Petitioners/Plaintiffs
AND
Chandupatla Venkateshwar rao & others
..Respondents/Defendants

To,
1.P.Sudha Rani, W/o.late Ch. Narsimha Rao, Aged about 57 years;oce: Govt. Teacher,
2.Ch. Sujith Rao, S/o.late Ch. Narsimha Rao, Aged about 38 years;occ: Business,
3.Ch.Srikanth Rao, S/o late Ch. Narsimha Rao, Aged about 36 years;occ: Pvt. Employee, All are R/o. H.No.2-10-31 Khajimahalla, Bhongir Town, Yadadri-Bhongir District.

You are hereby informed that Petitioners/Plaintiffs have filed the above suit seeking for the relief of Partition and separate possession of the suit schedule properties and whereas the predecessor-in-interest of three of you viz., Ch. Narsimha Rao was the defendant No.3 in the above suit. But, after institution of the above suit, the said Ch. Narsimha Rao has died leaving behind three of you as his only legal heirs and as such my clients have filed an impleadment petition against three of you to bring you on record in the above suit along with a Condone Delay Petition vide I.A. No.71/2022 seeking condonation of delay of (147) days. But, the Notices. in the said I.A., are not being served against you all these days and as such, as per the directions of the said Hon'ble Court it is hereby informed to you that the above I.A., in the above suit is posted to 18.10.2024 for your appearance in the above said I.A., and as such you are hereby informed to attend the above suit & I.A., on **18.10.2024** before the said Hon'ble Court cither in person or through your counsel by 10.30 A.M. Otherwise, the matter will be decided exparte.

By order of the Court
(SAMA VENKAT REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective. Plot No. 70, 11 Floor, above Karnataka Bank, Shivaganga Colony. Colon L.B.Nagar, Hyd.-74, Mobile 9000387977



పట్టపగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో రాజన్నగూడెంలో సీసీరోడ్లకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోకుండా మూడు రోజుల నుండి రాత్రిపూట ఎండ్లబండ్లతో దోబిఘాట్ వద్ద డంప్ చేసి ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు.ఇసుకను రవాణ చేస్తుంది లోకల్ కాంట్రాక్టర్లు కావడంతో ఇలా యథేచ్ఛగా పర్మిషన్లు లేకుండా తరలిస్తున్నారు.దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీలో డ్రయినేజీలు,రోడ్ల పనులు జరుగుతున్నాయి.వీటికి మాత్రం ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుని మూసీవాగు నుండి ఇసుక రవాణ చేసి పనులు చేస్తున్నారు.

ఇసుకకు పర్మిషన్ ఇవ్వలేదు
తహసీల్దార్ రాంప్రసాద్

మోత్కుర్ బిక్కురు వాగు హైకోర్టులో పిటిషన్ ఉన్న కారణంగా ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదు.ఎవరైనా అలాగే ఇసుక అక్రమ రవాణా చేస్తే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలి.

సమాచారం లేదు
మోత్కుర్ ఎస్ఐ నాగరాజు

మోత్కుర్ బిక్కురు వాగు నుండి ఎడ్లబండ్లలో ఇసుకను తోలుకొచ్చి దోబీఘాట్ వద్ద డంప్ చేస్తున్నారన్న సమాచారం అందింది.ఈవిషయాన్ని మున్సిపల్ కమిషనర్‌ను అడగగా వారు మాకు లెటర్ పంపుతామని చెప్పారు..కానీ ఇప్పటి వరకు లెటర్ ఇవ్వలేదు.

ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని, ఐసీయూ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం రాత్రి కాటమయ్యబస్తీ, సీపీఐ(ఎం) సబ్ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదానికి అనుకొని పట్టణం ఉందని, మండల పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాదిగా వస్తున్నారని చెప్పారు. కాటమయ్య బస్తి సబ్ శాఖ మహాసభలో మోరిగాడి రమేష్ ని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గనగాని మల్లేష్, మోరిగాడి మహేష్ ,మోరిగాడి అశోక్ ,మోరీగాడి అంజయ్య, రాజు, దూసరి భిక్షపతి, ఘనగాని కిష్టయ్య, మోరిగాడి స్వరూప, మంజుల ,ఐలి అంజమ్మ, ఘనగాని భాగ్యమ్మ ,చంద్రకళ పాల్గొన్నారు.



మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్ ఆఫీసులో కాంగ్రెస్ రాజపేట మండలం మహిళా అధ్యక్షురాలు నాగారం రేణుక ఆధ్వర్యంలో మహిళా సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని ఆదివారం ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నమిలే నర్సమ్మ, ఉపేంద్ర, విజయ భాయ్ గ్రామ మహిళా అధ్యక్షురాలు ఆకిరెడ్డి ఉమా పాల్గొన్నారు.



సమగ్ర కుల జనగణన సాధనకు శక్తివంచన లేకుండా కృషి

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సమగ్ర కుల జనగణన సాధన కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని , ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం హైదరాబాద్ బేగంపేట టూరిజం ప్లాజాలో ఉద్యోగులు, మేధావులు ,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంచలన వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న మీ పార్టీలో ఎవరు ముందుకొస్తారు..బీసీ యుద్ధంలో కాంగ్రెస్ తరపున నేను ముందుకు వస్తున్న అంటూ అన్ని పార్టీలకు సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రతినిధిగా ఒక మాట చెప్తున్న, కాంగ్రెస్ కులగణన చేయకపోతే 42 శాతం రిజర్వేషన్ బీసీలకు ఇవ్వకపోతే తీన్మార్ మల్లన్నదే బాధ్యతని నేను చెప్తున్నా, బీఆర్ఎస్ నాయకులకు మీ పార్టీలో బాధ్యత వహించేది ఎవరు, భారతీయ జనతా పార్టీకి చెప్తున్నా మీ దాంట్లో బాధ్యత వహించేది ఎవరు, రండి మీరు చేయకపోతే మీ కర్మ మీ పాడే మీరు పేర్చుకుంటా అంటే మేము ఏం చేయలేం, కానీ ఖాళీ అగ్గిపెట్ట మాత్రమే ఇస్తామని హెచ్చరించారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | సెప్టెంబర్ 30, 2024 | www.navatelangana.com

వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ

నవతెలంగాణ-నకిరేకల్

ప్రపంచ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ ఒక కోటి వృక్షాలను పెంచాలన్న సదుద్దేశంతో ప్రతి వాసవి క్లబ్ సీడ్ బాల్స్ తయారు చేయాలన్న పిలుపు మేరకు ఆదివారం నకిరేకల్ పట్టణంలో వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5000 పైచిలుకు సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల రామకృష్ణ, కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, మాజీ అధ్యక్షుడు ఉప్పల సంతోష్, సభ్యులు చందా కృష్ణయ్య, కండగట్ల రామన్న పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా జమున మాధవరెడ్డి



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కొండమల్లేపల్లి మండలకేంద్రానికి చెందిన నాయిని జమున మాధవరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మెన్‌గా గుర్రంపోడు మండలానికి చెందిన తగుళ్ల సర్వయ్య, డైరెక్టర్లుగా దీప సుదర్శన్‌రెడ్డి, మాధవరం గోవర్ధన్‌రావు, పగిడి మర్రి రఘురాములు, పెద్దిశెట్టి సుధాకర్, భూతం సైదులు, సయ్యద్ దస్తగిరి, నేనావత్ కిస్యనాయక్, వాంకునావత్ తౌర్యనాయక్,మేకల దీప, గుండెబోయిన రాంబాబు, ట్రేడర్స్ కాయితి నారాయణరెడ్డి ,దొడ్డి సుధాకర్, ఎక్స్ అఫీషియో సభ్యులు జాలే నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చిత్రియాల సభ్యుల నియమాకం చేశారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మర్రిగూడ

అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో సీపీఐఎం 9వ గ్రామ శాఖ మహాసభకు హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు.గత ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.గ్రామాలలో నేటికీ కొంతమందికి రైతులకు రుణమాఫీ అందలేదని షరతులతో సంబంధం లేకుండా రూ.2లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలని,గ్రామాలలో మురికి కాలువలు, డ్రైనేజీ,రోడ్లు సమస్యలపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు పెట్టుబడి పై 50 శాతం మద్దతు ధరల చట్టం పార్లమెంటులో ఆమోదింప చేస్తామని చెప్పి నాలుగేండ్లవుతున్నా నేటికీ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా రైతులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డిండి ఎత్తిపోతల పథకంకు డీపీఆర్‌ను ఆమోదించి పనులను త్వరగా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటి సమస్యను తీర్చాలన్నారు.గ్రామ శాఖ మహాసభల సందర్భంగా మండల నాయకులు నీలకంఠం యాదయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్,మండల కమిటీ సభ్యులు మైల సత్తయ్య,చెల్లంముత్యాలు,ఏర్పుల దుర్గమ్మ,సీపీఐ(ఎం) నాయకులు గిరి వెంకటయ్య,గడగోటి వెంకన్న,ఏరుకొండ రాఘవేంద్ర,ఊరుపక్కభిక్షం,జోగు సులోచన, తదితరులు,పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల పొట్ట గొట్టొద్దు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



నవతెలంగాణ-భువనగిరి

కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు కు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్యూర్మెంట్ బియ్యాన్ని పురుగుల సాకుతో మార్కెట్ యార్డ్ ‌కు బియ్యం రాకుండా చేసి హమాలీ కార్మికుల పొట్టలు కొట్టొద్దని, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి కోరారు. ఆదివారం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి గారిని హమాలీ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మూడురోజులలో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, హమాలీ కార్మికులు వల్దస్ నర్సింహా, నరాల రమేష్, గజ్జి ఐలయ్య, కుంకుంట్ల బొజ్జయ్య, చంద్రయ్య, గొర్ల బాలనర్సింహా, కృష్ణ, జగన్, మల్లేష్, లింగస్వామి, ధర్మయ్య, పాల్గొన్నారు.

ఏఈఓ నుండి ఏఈఈగా కారింగుల గోపి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహాడ్ క్లస్టర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారిగా(ఏఈఓ) విధులు నిర్వహించిన గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం గ్రామానికి చెందిన కారింగుల గోపి ఇటీవల విడుదల అయిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) ఫలితాల్లో ఇరిగేషన్ శాఖలో ఏఈఈ ఉద్యోగం సాధించి ఏఈఓ ఉద్యోగానికి రాజీనామా చేసి చౌటుప్పల్‌లో ఈ నెల 27న ఏఈఈ ఉద్యోగంలో జాయిన్ అయ్యాడు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 2018 నుండి ఆరున్నర ఏళ్ల దూపహాడ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఏఈఓ) పని చేయడం తన అదృష్టమన్నారు. ఈ సందర్భంగా రైతు సమాచార సమగ్ర సర్వే, భూసార పరీక్ష , రైతుబంధు, రైతు బీమా, పిఎం కిసాన్, పంటల నమోదు, పంటనష్టం సర్వే, పంట కోత ప్రయోగాలు, ధాన్యం సేకరణ, ప్రస్తుత రుణమాఫీ మొదలగు రైతు సంక్షేమ పథకాల అమలులో తనకు సహకరించిన దూపహాడ్ క్లస్టర్ సమస్త రైతులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అభ్యుదయ రైతులకు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్లకు, ఎరువుల డీలర్లకు, సొసైటీ సభ్యులు, తదితరులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోపి కొత్తగా చేరిన ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మరెన్నో అత్యున్నత స్థానాలు చేరాలని క్లస్టర్ రైతులు ఆకాంక్షించారు.



వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-మోటకొండూర్

రాష్ట్రంలోని రైతులు పండించిన ప్రతి వరి ధాన్యానికి రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. తేదీ.29.09.2024 ఆదివారం రోజున మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో మోటకొండూరు పట్టణ శాఖ మహాసభ బందెల పోషయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు పండిస్తున్న పత్తి పంటకు క్వింటాల్‌కు రూ.7వేల కనీస మద్దతు ధర ఉండగా దళారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా తక్కువ ధరకే రైతుల దగ్గర పత్తిని కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.దళారుల దోపిడీని అధికారులు అరికట్టాలని అధికారులను కోరారు.పట్టణ మహాసభలో పట్టణ శాఖ నూతన ప్రధాన కార్యదర్శిగా వడ్డేబోయిన మహేందర్ సహాయ కార్యదర్శిగా చెరుకు అనిల్ ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, భోగ రమేష్, చిన్న బత్తిని రోమన్, పార్టీ సీనియర్ నాయకులు బాల్ద యాదగిరి, వంగపల్లి సాయిలు, చీరాల ఉపేందర్, కాంబోజ యాదయ్య, దూడల శ్రీనివాస్, చెరుకు అనిల్, మేడోజు నరసింహ చారి, బోలగాని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-పాలకీడు

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని కోమటికుంట గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం ఒడిత్య రాములు అధ్యక్షతన నిర్వహించగా.. ఈ సమావేశానికి అనంత ప్రకాష్, మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ హాజరై మాట్లాడారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు,వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ల పెంపు, అర్హులైన మహిళలందరికీ 2500 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని వ కోరారు. సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర,ఎర్ర జెండాకు సిపిఎం పార్టీకి ఉన్నదని వారన్నారు. ప్రభుత్వాలు హామీలను అమలు చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పరంగి కృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, గోపయ్య నాగరాజు, పరుశ రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

6 గ్యారంటీ పథకాలని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి, దూపటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామంలో ఆదివారం సీపీఐఎం శాఖా మహాసభ సీనియర్ నాయకులు బొమ్మ కంటి లక్ష్మి నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ ,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 10 నెలల కాలం పూర్తయిందని, ఎన్నికల హామీల్లో భాగంగా, ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి, అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామాలలో పెన్షన్లు మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైందని, పెన్షన్స్ ను డబుల్ చేస్తామన్న హామీ ఇచ్చి ఇంతవరకు చేయలేదని, ఆడవాళ్లకు 2500 రూపాయలను అమలు చేయలేదని , గ్యాస్ పథకంలో సబ్సిడీ డబ్బులు అకౌంట్లో వేస్తామని చెప్పి అరకొరగానే పథకం అమలు అవుతుందని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ 31 వేల కోట్ల రూపాయలని చెప్పి కేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఋణమాఫీ చేశారని చెప్పారు. రెండు లక్షల రూపాయల లోన్ తీసుకున్న రైతులకు కుటుంబ నిర్ధారణ పేరు చెప్పి ఇంతవరకు ఋణ మాఫీ చేయలేదని , ఇండ్లు లేని వారికిఇండ్లు ఇవ్వాలని, నూతన రేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ స్థలాలు ఇవ్వాలని, ఎన్నికలలో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో నూతన కార్యదర్శిగా పిక్క గణేష్ ను, సహాయ కార్యదర్శిగా కొండం సుధాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభ సమావేశంలో మండల కమిటీ సభ్యులు నల్లమాస తులసయ్య, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, గణేష్, గ్యర భాస్కర్, నిడిగొండ వాలి, శ్రీనివాస్‌రెడ్డి, గ్యర అశోక్,సుధాకర్‌రెడ్డి పొన్నాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-చింతపల్లి

నసర్లపల్లి నుండి నెల్వలపల్లి మీదుగా నాంపల్లి మండల కేంద్రం వరకు 60 ఫీట్ పీడబ్ల్యూడీ రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామానికి ఒక ప్రైవేటు ప్రోగ్రామ్ కోసం వచ్చిన కేంద్రహోం శాఖ మంత్రి బండి సంజయ్‌కు మార్‌కు నెల్వలపల్లి గ్రామ బీజేపీ నాయకుడు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డటి మధు మర్యాద పూర్వకంగా కలిసి, దాదాపు 16 సంవత్సరాల కింద వేసిన బిటి రోడ్ పాడైపోయి గుంతల మాయంగా మారడం వలన నెల్వలపల్లి, తిర్మలపురం, ఉప్పరపల్లి ఈ మూడు గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నసర్లపల్లి నుండి నెల్వలపల్లి గ్రామం మీదుగా నాంపల్లి వరకు 60 ఫీట్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. నెల్వలపల్లి గ్రామంలో ఎంతోమంది సొంత ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.స్పందించిన మంత్రి మాట్లాడుతూ సమస్యలపై సమీక్ష జరిపించడంతో పాటు వివరణ తీసుకుని అతి త్వరలో మీ 3 గ్రామాల కల అయిన రోడ్డును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో బూత్ అధ్యక్షులు తుళ్ల రామకృష్ణ, బొంత నరేష్, నాయకులు కడారి మల్లయ్య, వీరమల్లి, సురేష్, సురేందర్, శివ, హిమనియల్, భరత్, మహేష్, వెంకట్ రెడ్డి, గిరి,రాము, దేవేందర్, గణేష్, వేణు, గణేష్, శ్రీను, జగన్ తదితరులు ఉన్నారు.

సరస్ ఎగ్జిబిషన్‌కు వెళ్లిన మహిళా సంఘాల ప్రతినిధులు

- ఎగ్జిబిషన్‌కు తరళి వెళ్లిన 5 గ్రామాల నుంచి 11 సంఘాలు



నవతెలంగాణ-భువనగిరి

హైద్రాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన.. సరస్ ఎగ్జిబిషన్‌కు జిల్లా నుంచి మహిళా సంఘాల ప్రతినిధులు ఆదివారం తరలివెళ్లారు. ప్రజలకు హస్తకళల గొప్పతనాన్ని చాటి చెప్పే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సరస్ ఎగ్జిబిషన్‌కు సంఘాల ప్రతినిధులు తయారు చేసిన హక్తకాల వస్తువులు తీసుకెళ్లారు. తక్కువ ధరలకే.. అరుదైన, నాణ్యమైన, కనువిందు చేసేలాంటి వస్తువులు తయారు చేశారు. సంప్రదాయ కళలు, చేతి వత్తి కళాకారులు, చేనేత కార్మికులను ఒక దగ్గర చేరుస్తూ. ఏర్పాటు చేసిన సరస్ ఎగ్జిబిషన్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లా నుంచి 5 గ్రామాల నుంచి 11 స్వయం సహాయకసంఘాలు ప్రతినిధులు తయారు చేసిన ఉత్పత్తులను స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.సిరిపురం గ్రామం నుంచి బెడ్‌షీట్స్, క్లాత్‌బ్యాంక్స్‌లు, దేవలమ్మనాగారం నుంచి చేనేత టాప్స్, పుట్టపాక నుంచి పట్టుచీరలు, దుపట్టలు, మస్‌రైజ చీరలు, ముసిపట్ల నుంచి లేదర్, జ్యూట్ బ్యాగ్, కొయ్యలగూడెం బెడ్‌షీడ్స్, డ్రెస్‌మెటిరీయల్ క్లాత్స్, పోచంపల్లి టవల్స్, పోచంపల్లి చీరలు, దీంతో పాటు ప్రత్యేక తెలంగాణ వంటకాలుతో ఫుడ్ కోర్టును కుడా జిల్లా నుంచి ఏర్పాటు చేయనున్నారు.సరస్ ఎగ్జిబిషన్‌లో.వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళాకారులు, చేనేత కార్మికులు, నాణ్యమైన వంటనూనెలు తయారు చేసే వారందరూ స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని 32 జిల్లాలతో పాటు 22 రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు.

శాస్త్రీయ వైఖరులు కలిగివుండడం, వ్యక్తిగత ఆరోగ్య అవగాహన ప్రతిఒక్కరి కర్తవ్యం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతి వ్యక్తి వ్యక్తిగత ఆరోగ్య అవగాహన,శాస్త్రీయ వైఖరులను కలిగి వుండాలని మిర్యాలగూడ పట్టణ ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు జాడి రాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లోని మీనా ఇంజనీరింగ్ కాలేజీలోని విద్యార్థిని లకు సాధారణంగా వచ్చే రోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాదూరి రమణారెడ్డి మాట్లాడుతూ భూమిలో కరగని ప్లాస్టిక్ వినియోగించవద్దని, ప్లాస్టిక్ కలుషిత నీరు, ఆహారం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాదులు సంక్రమించే అవకాశం పెంచుకోవడమే కాకుండా, ఇతరులకు అవగాహనా కల్పించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార సంస్థ అని, నమ్మకాలకు, విశ్వాసాలకు వ్యతిరేకం కాదని, కేవలం మూఢ నమ్మకాల కు వ్యతిరేకం, వాటి కారణాలు వివరించడం కోసం జన విజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలను చేపడుతుందని, విధార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించుటకు చెకుముఖి లాంటి పరీక్షలు ఉభయ రాష్ట్రలలో నిర్వహిస్తుందని, అదేవిధంగా తెలుగు రాష్ట్రలలో సైన్స్ ప్రచారం కోసం వెలువడే ఏకైక సైన్స్ మాస పత్రిక చెకుముఖి మ్యాగజైన్‌కు అందరూ చందా దారులుగా చేరాలని, జన విజ్ఞాన వేదిక సంస్థ లో సభ్యులుగా చేరి సైన్స్ ప్రచారంలో భాగస్వామ్యాలు కావాలని కోరుతూ కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల తరపున ఇన్‌చార్జి విలియం, 250 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.



విద్యార్థి దశలోనే సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థి దశలోనే సామాజిక దృక్పథాన్ని అలవర్చుకుంటే భవిష్యత్తులో మానవీయ విలువలు పెంపొంది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థి రాష్ట్ర నేత రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.. పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కోదాడలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాలల బాల బాలికలకు నిర్వహించిన వాలీబాల్ పోటీలను పూర్వ విద్యార్థులుపెదనాటి వెంకటేశ్వర్లు. ముత్తవరపు పాండురంగారావు పందిరి నాగిరెడ్డి. పారా సీతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జార్జి రెడ్డి అమరత్వంతో ఆవిర్భవించిన పిడిఎస్‌యు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమస్యల పరిష్కారానికి ఉద్యమించడంతోపాటు సామాజిక సమస్యలపై పోరాటం చేసిందని గుర్తు చేశారు. విద్యార్థులకందాల్సిన ఉపకార వేతనాలు. హాస్టల్ సమస్యలు. విద్యార్థినుల పై వేధింపులు తదితర సామాజిక అంశాలపై పోరాటం చేసిందన్నారు.. దీంతోపాటు పౌర హక్కులకు భంగం కలిగిన ప్రతి సందర్భంలోనూ పి డి ఎస్ యు విద్యార్థులు తమ బాధ్యత నిర్వర్తించారని చెప్పారు. పాశ్చాత్య విష సంస్కృతి అంటు వ్యాధుల వ్యాపిస్తున్న నేటి పరిస్థితులు విద్యార్థులు సమాజం పట్ల శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మట్టారెడ్డి పాకనాటి రాఘవరెడ్డి డిఎస్ స్వామి రాపర్తి రామ నరసయ్య ఎస్ హరి కిషన్ రావు. కోటయ్య మస్తాన్ వీరభద్రం మల్లయ్య. ఉదయగిరి వి నరసింహారావు చెందరావు పూర్వ ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.



అంటువ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవిందు

నవతెలంగాణ-సూర్యాపేట

అంటు వ్యాధులు, విష జ్వరాల నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏలుగూరి గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీతారామపురంలో అరవపల్లి లింగయ్య, షేక్ సైదులు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన వెంటనే చేపట్టి స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నీళ్ల నిలువ ఉండటం మూలంగా ప్రతి ఇంట్లో జ్వర పీడుతులు ఉన్నారని, వారికి సరైన వైద్యం అందించడంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. సంచార వైద్య బృందాల ద్వారా గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలన్నారు. వైద్యంతో పాటు విస్తృతంగా టెస్టులుచేసి మందులు అందించాలని సూచించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ఇటీవల వర్షాల మూలంగా కూలిపోయిన ఇండ్లకు, పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మామిడి పుల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం 24వ వార్డు శాఖ కార్యదర్శిగా రావుల నాగరాజు, 25వ వార్డు శాఖ కార్యదర్శిగా మామిడి పుల్లయ్య, 26 వ వార్డు కు షేక్ జహంగీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, నాయకులు లింగయ్య, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.



గుండె జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- గుండె వ్యాధుల నిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

గుండె జబ్బుల పట్ల ప్రజలు అవగాహన కలిగి వుండాలని ప్రముఖ గుండె వ్యాధుల నిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ గౌడ్ అన్నారు. వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్వి హాస్పిటల్‌లో నిర్వహించిన మెగా గుండె వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. గుండెలో వచ్చే మంటను కొందరు గ్యాస్ సమస్యగా భావించి మందులు వాడతారని, తరువాత నయం కాని సమయంలో కార్డియాలజిస్ట్ ను సంప్రదిస్తారని, అప్పటికి ఆలస్యం కావడం వలన హార్ట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదమని వివరించారు. గుండె జబ్బుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కోసం వరల్డ్ హార్ట్ డే రోజున తమ ఆసుపత్రి నందు గుండె వైద్య శిబిరం తక్కువ ధరలో గుండె పరిక్షలు, షుగర్, రక్త పరిక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గుండె జబ్బులు వచ్చిన వారిని సకాలంలో ఆసుపత్రికి తీసుకుని వస్తే రోగిని చికిత్స చేసి బ్రతికించే అవకాశం వుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంతారావు, డాక్టర్ రమేష్, డాక్టర్ బెల్లంకొండ ప్రియాంక, బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ మొక్కలునాటాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 29 వ వార్డులో ఆదివారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు కూర వెంకటేష్ ,గ్యాస్ చిన్న ,కంసాని వెంకటేష్,డాక్టర్ కిరణ్,సామల భాస్కర్, బాలకృష్ణ బట్టు మహేందర్, పోతంశెట్టి మంజుల పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | సెప్టెంబర్ 30 , 2024 | www.navatelangana.com

వందలలో రావాల్సిన నెలవారి విద్యుత్ బిల్లు రూ.వేలలో



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో రూ. వందలలో రావాల్సిన నెలవారి విద్యుత్ బిల్లు రూ.వేలలో ఆ గార్డెన్ నిర్వాహకులు దొంతిరి సోమిరెడ్డి వాపోయారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గార్డెన్ విద్యుత్ నిర్వహణ కొరకు నెలవారీగా దాదాపు రెండు వేల నుండి, ఐదు వేల రూపాయల మధ్యలోనే బిల్లు వచ్చేదని, ఇటీవల రూ.33,243 రూపాయల బిల్లు వచ్చిందన్నారు.విద్యుత్ అధికారుల దృష్టికి పై విషయం తీసుకెళ్ళానన్నారు. విచారణ జరుపుతామని, తగిన న్యాయం చేస్తామని చెప్పి నెలలకొద్ది జరిపి, విద్యుత్ బిల్లు తీసుకోలేదని , తిరిగి చెల్లించమని ఒత్తిడి తెస్తున్నారని, విద్యుత్ అధికారులు తనకు తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేన వికలాంగ క్లబ్‌కు అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్ :



నల్లగొండ, ఖమ్మం జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి అవార్డులు ప్రదానం చేయగా అందులో అన్నం పెట్టే భాగ్యం హంగర్ ప్రోగ్రాంలో మొదటిస్థానం లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చైతన్య జనసేనవికలాంగ క్లబ్ దక్కించుకుంది. దీంతో ఆదివారం పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ కోల సైదులు, సెక్రెటరీ సింగు రాంబాబు, చార్టర్ ట్రెజరర్ సైదులు అవార్డును అందుకోగా వారిని ఘనంగా సన్మానించారు. తాము పేద ప్రజలకు చేసిన సేవలు చేయగా ఈ అవార్డు దక్కిందని ఎర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- విద్యారంగ సమస్యలపై నిక్కచ్చిగా పోరాడే సంఘం టీఎస్‌యూటీఎఫ్
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక జె పంక్షన్ హాల్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ జిల్లా మహాసభల మొదటి రోజు మధ్యాహ్నం సెషన్‌లో జిల్లా కార్యదర్శి సిహెచ్ వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల- విద్యా ప్రమాణాలు అనే అంశంపై వక్తగా మాట్లాడారు. పాఠశాల విద్యలో విద్యా ప్రమాణాలు మెరుగు పడాలంటే ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించాలని దానికి ప్రభుత్వం ఒక రాజకీయ నిర్ణయమైనా తీర్మాణాలు చేసి కమిషన్ ఏర్పాటు చేసి దాని ప్రకారం అమలు చేయాలని తెలిపారు. విద్యా ప్రమాణాల మెరుగు చేయుటకు గత ప్రభుత్వాలు ఆపరేషన్ బ్లాక్ బోర్డ్,ఎ పెప్, డి పెప్ మొదలైన స్కీం లను ఫోన్ చేసిందని పేర్కొన్నారు. విద్యలో జ్ఞానము అవగాహన అన్వయం ద్వారా విద్యా నైపుణ్యాలను పెంచవచ్చని తెలిపారు. సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై నిక్కచ్చిగా పోరాడే సంఘం టీఎస్ యూటీఎఫ్ అని తెలిపారు. హక్కులు బాధ్యతలు సమానంగా స్వీకరిస్తూ విద్యా ప్రమాణాలు కృషికి అను నిత్యం పాటుపడే సంఘం అని కొనియాడారు. ప్రభుత్వ విద్యా రంగం పట్ల విశ్వాసం కోల్పోయే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. దీనికి సమాజం మొత్తం కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కే జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, రాష్ట్ర కార్యదర్శి, జి నాగమణి, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఏ మంగ, జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జి రమేష్ బాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అండ్ సోమయ్య ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి, కె అరుణ, భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు జె కమల, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి దామోదర్, రవీందర్, పాపిరెడ్డి, నాగేశ్వరరావు, ఆడం, వి రమేష్, ఎస్ సోమయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు కృషి

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సాధనకు కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ యూత్ హాస్టల్లో జరిగిన టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు దక్కేల కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో హైదరాబాద్, ఖమ్మం, జిల్లాల తర్వాత నల్లగొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు మంజూరు చేసేలా కృషి చేస్తామని, మండలాల వారిగా ఇప్పటికే ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు ఇవ్వాల్సిందిగా కోరామని, సుమారు 80 శాతం మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత పదేళ్లుగా జర్నలిస్టులో హెల్త్ కార్డుల విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. గతంలో కొన్ని సంవత్సరాలుగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొనసాగిన పులిమామిడి మహేందర్ రెడ్డి (ఆంధ్రజ్యోతి) కొన్ని రోజులుగా యూనియన్ నిబంధనలకు వ్యతిరేకంగా వేరే యూనియన్ తో కూడి యూనియన్ నియమాలను అధిక్రమించి యూనియన్ అభివృద్ధికి ఆటంకాలు కలిగించే పలు కార్యక్రమాలు చేపడుతున్నందున జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుని బాధ్యతను తొలగిస్తూ, యూనియన్ నుండి బహిష్కరిస్తున్నట్టు జిల్లా కార్యవర్గ సమావేశం అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.ఆ స్థానంలో నూతన అధ్యక్షునిగా కనిమల నాగయ్యను (ఆంధ్రజ్యోతి) జిల్లా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి, ఇతర కమిటీ సభ్యులను నియమించి వారిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఐజేయు నాయకులు దోసపాటి సత్యనారాయణ, రాష్ట్ర అడక్ కమిటీ సభ్యులు గిరిధర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దొటి శ్రీనివాస్, టియుడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అహ్మద్, జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మాధురి యాదగిరి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ ముదిరాజ్, జర్నలిస్ట్ నాయకులు దోసకాయల లింగయ్య, వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నరసింహ, వెంకటేశ్వర్ రెడ్డి, నాతి రమేష్, రాంరెడ్డి, తల్లం శ్రీను, బచ్చలకూర వెంకన్న, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

హైడ్రా అనేది భావితరాల భవిష్యత్

- ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను



హైడ్రా అనేది భావితరాల భవిష్యత్తు అని, కేసీఆర్ చెప్పి చేయలేని పనిని రేవంత్‌రెడ్డి చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని, 80శాతం ప్రజలు హైడ్రాను స్వాగతిస్తున్నారని, మిగిలిన 20శాతం వ్యతిరేకించే వాళు గత పది సంవత్సరాల నుండి రాజకీయ అండతో కబ్జాలు చేసిన రాజకీయ నాయకులేనని చెప్పారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని, 28 వేల అక్రమ కట్టడాలు నాలాల మీద చెరువుల మీద ఉన్నాయన్నారుూటిని కూల్చేస్తే తప్ప హైదరాబాద్ మనుగడ సాగించలేదన్నారు. మీడియాతో పాటు ప్రజలు కూల్చివేతలకు సహకరించాలని నాడు సీఎం హోదాలో కేసీఆర్ మాట్లాడగా, ప్రస్తుతం ఆయన కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్‌రావ్ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. చరిత్రలో లేక్ సిటీగా ఉన్న హైదరాబాదును, లేక్ సిటీ గానే ఉంచాలనేదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని. హైదరాబాదులో నివసిస్తున్న ప్రజలు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు ఎదుర్కొని, ఇంట్లో వస్తువులు కరవై ప్రభుత్వం చేసే సహాయం కోసం ఎదురుచూసే పరిస్థితి రావొద్దన్నారు. వర్షాలతో వరదలతో హైదరాబాద్ ప్రజలు నష్టపోవద్దని ఉద్దేశంతోనే హైడ్రాను తీసుకొచ్చారని అన్నారు.హైడ్రావల్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భయంతోనే ఆరోపణలు చేస్తున్నారన్నారు.మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,ఇప్పటికే 15 వేల దాకా డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు జరిగిందని,నది పరివాహక ప్రాంతాల్లోని చారిత్రక కట్టడాలను టూరిస్టు ప్లేసులుగా మారుస్తానన్నారు.మూసీ నిర్వాసితులకు 15 రోజుల్లోగా ఉపాధి కల్పిస్తామన్నారు.హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ చేస్తాం అని, మూసి నిర్వశితులకు జీవనోపాధి కల్పనకు 15 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నమని, విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూస్తమాని, రాష్ట్రంలో సం క్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిపారు.మహిళలకు పావులావడ్డీ రుణాలు అందజేస్తామన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు

- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక లక్ష్మీ గార్డెన్ లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు, ఒక ఉపాధ్యాయుడు చిత్తశుద్ధి క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతపౌరులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నత అధికారులుగా తీర్చిదిద్దే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్నత స్థానం ఇవ్వాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.ఉపాధ్యాయుడు లేనిదే విద్య లేదని, అభివృద్ధి లేదని, అన్ని వృత్తుల వారీగా తయారు చేసేవాడే ఉపాధ్యాయుడన్నారు.అనంతరం నూతనంగా మండల విద్యాధికారులుగా బాధ్యతలు తీసుకున్న మండల విద్యాధికారులకు జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులు బనావత్ సైదులునాయక్, మూడ్ తిరుపతినాయక్, బాలాజీనాయక్, బాలునాయక్, రవినాయక్, లక్ష్మణ్ నాయక్, లావూరి వెంకన్న, వరలక్ష్మి, ధర్మానాయక్, వెంకట్రామ్‌నాయక్, శ్రీను నాయక్, తావుర్య, సీతారాంనాయక్, స్కైలాబ్‌నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పునరావాసం కల్పించాకే పేదల ఇండ్లను తొలగించాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హైడ్రా పేరుతో తొలగిస్తున్న పేదల ఇండ్లకు పునరావాసం కల్పించిన తర్వాతనే ఇండ్లను తొలగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆదివారం నేరేడు కొమ్ము మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ నగరం తో పాటు ఆనుకొని ఉన్న జిల్లాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ కుంటలు, చెరువులు, నాళాలు భూములు లో అక్రమంగా నేర్పించుకున్న ఇండ్లను తొలగించడం హర్షించదగ్గ విషయమే కానీ పొట్టకూటి కోసం హైదరాబాదుకు వచ్చి జీవనం గడుపుతూ తల దాచుకోవడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న గుడిసెలను పునరావాసం కల్పించకుండా ప్రత్యేక మార్గం చూపకుండా తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. రెండు మూడు నెలల గడువు ఇచ్చి ప్రత్యేకమైన నివాసాలను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో రైతులకు కూలీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.ఈ రాష్ట్రాన్ని పది సంవత్సరాల కాలంలో పరిపాలించిన కేసీఆర్ యువతకు ఉపాధి కల్పించడంలో వ్యవసాయ కార్మికుల్ని రైతులని, దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజల్ని ఆదుకోవడంలో ఘోర వైఫల్యం చెందాడని, విమర్శించారు. నీళ్ల నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ కుటుంబం మాత్రమే రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత బాగుపడిందని ఈ రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని కేసీఆర్ పాలనకు విరక్తి చెందిన ప్రజలంతా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మా బతుకులు బాగుపడతాయని ఆశించి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి వెంటనే రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ 40 శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ చేశారని ఇంకా 60 శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వెంటనే నిబంధనలను తొలగించి కండిషన్ లేకుండా రెండు లక్షల లోపు, రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతు బంధు పథకాన్ని పంట సహాయం కింద అందిస్తా మని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్న నేటికి ఏ ఒక్క రైతుకు రైతు సహాయం అందలేదని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతుబంధు రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు. భీమా రుణాన్ని చెల్లించకపోవడం మూలంగా రైతు చనిపోతే బీమా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని వెంటనే రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.12,500 ఇస్తామని ఇవ్వలేదని, ఆసరా పెన్షన్లను కూడా 4000 చేస్తామని చెప్పి పని చేయలేదని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు రాసనూరి ముత్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులునల్లా వెంకటయ్య, మండల కార్యదర్శి నాగటి నాగరాజు, నాయకులు బిజిలి లింగయ్య, యాదగిరి,మూడవత్ తాల్యా, మేడి వెంకటయ్య, ఎడ్ల కాశయ్య, పి. రవీందర్, టేకులపల్లి దానయ్య, నగేష్, జమ్రు, తదితరులు పాల్గొన్నారు.

సరస్ ఫెయిర్ 2024 కు బయల్దేరిన జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గ్రామీణ స్వయం సహాయక ఉత్పత్తుల ప్రదర్శన, విక్రఎం విక్రమ్ ఎగ్జిబిషన్ సరస్ ఫెయిర్ 2024 ను సందర్శించడానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి డీఆర్డీఓ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు 85 మంది బయలుదేరి వెళ్లారు. కాగా ఆదివారం డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ ఫెయిర్‌లో అంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణా ,రాజస్థాన్, గోవా, అస్సాం, తమిళనాడు రాష్ట్రముల నుండి హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ద్వారా తయారు చేసిన వస్తువులు సందర్శన విక్రయంనిమిత్తం సరస్ ఫెయిర్ 2024 ప్రదర్శిస్తారు. ఈ ఎగ్జిబిషన్ పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ మార్గ్ (నెక్లెస్ రోడ్) నందు సెప్టెంబర్ 27వ తేదీ నుంచి అక్టోబర్ ఏడవ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా టి.నాగిరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి, మహిళా సంఘం సభ్యులు, డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.

దీన్‌దయాల్ స్పర్శ్ యోజన ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష

నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్ర ప్రభుత్వం అందించే దీన్‌దయాల్ స్పర్శ్ యోజన ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష నిర్వహించినట్టు పోస్టల్ డిపార్ట్ మెంట్ అధికారి బాజీబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు.ఈ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు ఒక సంవత్సరానికి రూ.6వేల చొప్పున స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 68 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు బి.నర్సింహ, శ్రీకాంత్, ప్రవీణ్, మసూద్‌అలీ, షబ్బీర్‌ఖాన్, స్కూల్ ఉపాధ్యాయులు సత్యనారాయణ పాల్గొన్నారు.

దళితుల వైతాళికుడు గుర్రం జాషువా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గుర్రం జాషువా 129వ జయంతి పట్టణంలోని టౌన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల శివారెడ్డి మాట్లాడారు. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా దళితులలో చైతన్యం తేవడం కోసం అనేక రకాలైన రచనలు చేశాడు అన్నారు. దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పాడుపడ్డ గొప్ప వ్యక్తి గుర్రం జాషువా అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన దళిత వర్గాల అభ్యున్నతికి వారి సంక్షేమం కోసం అనేక రకాల రూపాలలో రచనలు చేసి వారి పురోభివృద్ధికి సహాయపడిన వ్యక్తి గుర్రం జాషువా అన్నారు ఆయన చేసిన సేవలను కొనియాడారు కార్యక్రమంలో గుర్రం జాషువా సంఘం గౌరవ అధ్యక్షుడు బయ్యారపు రామారావు రామకృష్ణ నాగరాజులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దళిత ఉద్యోగులు మాతంగి ప్రభాకర్ రావు నందిపాటి సైదులు ఎడవల్లి వీరబాబు మెరీగ అశోక్ నాగేశ్వరరావు చెడపంగు గురువయ్యలను సన్మానించారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్లో జరిగిన పార్టీ టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అయినా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కొంతవరకు అమలయ్యా ని కానీ నేటికీ రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి వారి అదుకోవాలన్నారు.



ఇందిరమ్మ గృహాల కోసం ఎదురుచూస్తున్న వారందరికీ వెంటనే ఐదు లక్షలు ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుడ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, అనెగంటి మీనయ్య, ఎస్.కె ఆఫీస్, ఎడ్ల సైదులు సట్టు. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు, బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నారం గేట్ సమీపన చోటుచేసుకుంది. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుగము మండలం బుగ్గ తండా కు చెందిన లోటావత్ బీముడు (23), అతని అన్న కుమారుడు వెంకటేష్ (8)తో కలిసి ఆదివారం తన బైక్ పై ఉదయం నాంపల్లి మండలం రేఖతండాలోని బంధువు ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో గల చెన్నారం గేట్ సమీప వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా వచ్చి బైక్ను బలంగా ఢీ కొనడంతో బైక్ పై ఉన్నటువంటి బాలుడు అక్కడికక్కడే మృతిచెందమృతి చందగా భీముడికి తీవ్ర గాయాలుకావడంతో 108 అంబులెన్స్‌లో దేవరకొండ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.ఇరువురి మృతదేహాలను దేవరకొండ మార్చురికి తరలించారు. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

నవతెలంగాణ-మిర్యాలగూడ



కరాటే శిక్షణ ఆత్మరక్షణకు దోహద పడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)అన్నారు. ఆదివారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న 22వ జాతీయ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా శారీరక మానసికంగా,ధృడంగా ఉండొచ్చన్నారు.ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమన్నారు.ప్రదానంగా బాలికలకు కరాటే శిక్షణ ఎంతో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థుల కు కరాటే శిక్షణ లు ఇవ్వడంతో పాటు జాతీయ స్థాయి కరాటే పోటీలు మిర్యాలగూడ లో అభినందనీయమన్నారు. మిర్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, దామరచర్ల నిడమనూరు మండల విద్యాధికారులు మాలోతు బాలాజీ నాయక్, వెంకన్న, ట్రస్మా పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, డౌహిల్ హై స్కూల్ కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జున్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, రైస్ మిల్లర్లు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో కిట్స్‌కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ముగ్గురికి బంగారు పతకాలు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా విద్యార్థినులకు కరాటేలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్టు కళాశాల చైర్మెన్ నీలా సత్యనారాయణ తెలిపారు. సుమన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లో నిర్వహించిన 22 వ జాతీయ కరాటే-కుంగ్-ఫూ ఛాంపియన్షిప్ పోటీలో డిప్లొమా రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు సింధు, సంధ్య, అఖిల బంగారు పతకాలు సాధించినట్టు తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థినులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కరాటే శిక్షకురాలు మాధవి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా రవీందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రపంచంలోని వృత్తులన్నిటిలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరిగిన అక్షర ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్దేశింపబడుతుందని దానికోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి పాఠశాల ఉపాధ్యాయుడు మల్లెపాక రవీందర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ నా కృషిని పనితీరును ప్రతిభను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసినందుకు అక్షర ఫౌండేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.